Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

PCW తెలుగు దినపత్రిక
PCW News Broadcasting PVT Ltd

హైదరాబాద్ సంపుటి : 03 సంచిక - 210 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 08 రూ - 03/- ఆదివారం 26 జూలై 2026

## సీతారామ ప్రాజెక్టు పనులను వేగవంతం చేయాలి




## అంతర్జాతీయ వేదికపై ప్రశంసలు పొందిన 'ఫెర్టీ9' వరంగల్ ఫెర్టిలిటీ సెంటర్






## పదవులు తాత్కాలికం, ప్రజల విశ్వాసమే అంతిమం: బండి

హైదరాబాద్,జులై 25 (పిసిడబ్ల్యూ న్యూస్): 'పదవులు తాత్కాలికం, ప్రజల విశ్వాసమే అంతిమం' అని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. ప్రజల ఆకాంక్షల మేరకు నడవడమే ప్రజాస్వామ్యమని చెప్పారు. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాపై ఆయన స్పందించారు. తమకు పార్టీ కంటే.. దేశమే ప్రధానమన్నారు. ' ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో ప్రజాస్వామ్యం అంటే.. ప్రజల గొంతు వినడం, వారి మాటను గౌరవించడం, అవసరమైతే బాధ్యత తీసుకునే ధైర్యాన్ని

మిగతా2లో...

# చట్టసభల వయోపరిమితి 21 ఏళ్లకు తగ్గించాలి

● అప్పడే యువతకు రాజకీయ అవకాశాలు వస్తాయి ● తెలంగాణ అసెంబ్లీలో ఈ మేరకు తీర్మానం చేస్తాం ● కాంగ్రెస్ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీలో పాల్గొన్న సిఎం రేవంత్



హైదరాబాద్,జులై 25 (పిసిడబ్ల్యూ న్యూస్): చట్టసభలకు పోటీ చేసే వయసును 21 ఏళ్లకు తగ్గించాలని సీఎం రేవంత్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు తెలంగాణ అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపుతామన్నారు. యువత రాజకీయాల్లోకి రావాలని, అప్పుడే నీతిమంతమైన రాజకీయాలు సాగుతాయని అన్నారు. దేశంలో అధికారంలో వారు భాగస్వాములు కావాల్సి

మిగతా2లో...



## అధికారంలో ఉన్నవారి కంటే ప్రజాశక్తి ఎప్పుడూ గొప్పదే

### - ధర్మేంద్ర రాజీనామాపై కెటిఆర్ పోస్ట్

హైదరాబాద్,జులై 25 (పిసిడబ్ల్యూ న్యూస్): యావత్ దేశాన్ని కుదిపేసిన నీట్ పేపర్ లీకేజీ వ్యవహారంపై సీజీపీ కాంక్రోచ్ జనతా పార్టీతోపాటు విద్యార్థుల ఆందోళనలు చేపట్టిన నేపథ్యంలో వారి డిమాండ్ల మేరకు ధర్మేంద్ర ప్రధాన్ తన కేంద్ర మంత్రి పదవికి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. తమ మూడు డిమాండ్లు నెరవేరడంతో ఆందోళన విరమిస్తున్నట్లు సీజీపీ ప్రకటించింది. ఈ మేరకు కేంద్రం

మిగతా2లో...

## ప్రహ్లాద్ జోషికి విద్యాశాఖ అప్పగింత

### - ధర్మేంద్రప్రధాన్ రాజీనామా ఆమోదం




## ఇది ముమ్మాటికీ విద్యార్థుల విజయం

● గాంధీ నుంచే తాముశాంతిని నేర్చుకున్నాం ● ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాపై అభిజిత్ దీప్కే




# జంతర్ మంతర్ ఆందోళనకు ముగింపు

- కేంద్రమంత్రులతో సిజెపి ప్రతినిధుల చర్చలు ఫలప్రదం
- విద్యార్థులపై దేశవ్యాప్త కేసుల ఎత్తివేతకు అంగీకారం
- భవిష్యత్‌లో ఎలాంటి కేసులతో విద్యార్థులను వేధించమని హామీ
- ఆత్మహత్య చేసుకున్న కుటుంబాలకు కోటి పరిహారం డిమాండ్



న్యూఢిల్లీ,జులై 25 (పిసిడబ్ల్యూ న్యూస్): జంతర్ మంతర్ ఆందోళన ముగిసింది. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాతో సిజెపి చేపట్టిన ఆందోళన ముగించారు. కేంద్ర మంత్రులు జేపీ నడ్డా, జితేంద్ర సింగ్‌లతో తాజా సమావేశం అనంతరం కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) ప్రతినిధులు తమ ఆందోళనను విరమిస్తున్నామని ప్రకటించారు. జంతర్‌మంతర్ నుంచి విద్యార్థులు, యువత తిరిగి వెళ్లాలని కోరారు. మంత్రి ధర్మేంద్ర మిగతా2లో...

# విద్యార్థుల పోరాటానికి తలొగ్గిన మోడీ

● కేంద్రం దిగిరాక తప్పని పరిస్థితి ● మంత్రి పొన్నం ప్రభాకర్ హర్షం
● కేంద్రం తీరుపై మండిపడ్డ కాంగ్రెస్ నేతలు



హైదరాబాద్,జులై 25 (పిసిడబ్ల్యూ న్యూస్): కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా విద్యార్థుల సుదీర్ఘ ఉద్యమానికి దక్కిన విజయమని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. విద్యార్థుల డిమాండ్లపై కేంద్రం దిగివచ్చిందని, ఈ పరిణామం ప్రభుత్వాలకు ఒక కనువిప్పుగా మారాలన్నారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా విద్యార్థుల ఉద్యమానికి దక్కిన విజయమని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. విద్యార్థుల హక్కులు, వారి భవిష్యత్తు కోసం దేశవ్యాప్తంగా వ్యక్తమైన ఆందోళనల ఫలితంగానే కేంద్ర ప్రభుత్వం వెనక్కి తగ్గాల్సి వచ్చిందని ఆయన అన్నారు. విద్యార్థుల ఆవేదనను పట్టించుకోకుండా కేంద్ర ప్రభుత్వం వ్యవహరించిన తీరు తీవ్ర విమర్శలకు గురైందని, చివరకు ప్రజల ఒత్తిడి ముందు తలవంచక తప్పలేదని వ్యాఖ్యానించారు. ఇది కేవలం ఒక మంత్రి రాజీనామా మిగతా2లో...

# రియల్ ఎస్టేట్ రంగంపై గోబెల్స్ ప్రచారం నమ్మొద్దు

● రెండున్నర ఏళ్లలో దాదాపు 40 శాతం రియల్ వృద్ధి
● త్వరలో మూసీ సుందరీకరణకు టెండర్లు
● రియల్ ఎస్టేట్‌తో పాటు పేదల ఇళ్ల నిర్మాణానికి ప్రాధాన్యత
● రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్ , సమాచార శాఖ మంత్రి పొంగులేటి



హైదరాబాద్,జులై 25 (పిసిడబ్ల్యూ న్యూస్): రాష్ట్రంలో ముఖ్యంగా హైదరాబాద్ లో రియల్ ఎస్టేట్ రంగం కుదేలైందని కొంతమంది ఉద్దేశ పూర్వకంగా గోబెల్స్ ప్రచారం సాగిస్తున్నారని దీనిలో ఏమాత్రం నిజం లేదని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్ , సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. ఈ విషయంలో స్టాంప్స్ / రిజిస్ట్రేషన్ శాఖ మంత్రిగా స్పష్టమైన ఆధారాలు, వివరాలు ఉన్నాయని అందువలన అటువంటి ప్రచారాలను నమ్మాల్సిన అవసరం లేదని అన్నారు. శనివారం నాడు నగరంలో జరిగిన ఒక కార్యక్రమంలో మంత్రి పొంగులేటి మాట్లాడుతూ గత రెండు న్నర సంవత్సరాల ప్రజా ప్రభుత్వ పాలనలో సుమారు 15 నుంచి 20 శాతం రియల్ ఎస్టేట్ అభివృద్ధి జరిగిందని ,

మిగతా2లో...



## ఎల్‌నినోతో రైతులకు అండగా నిలవండి

●డ్రిప్ ఇరిగేషన్‌కు ప్రోత్సహించండి ●మైక్రో ఇరిగేషన్ కంపెనీలకు మంత్రి తుమ్మల సూచన

హైదరాబాద్,జులై 25 (పిసిడబ్ల్యూ న్యూస్): ఎల్-నినో సమయంలో రైతులకు అండగా నిలవాలని మైక్రో ఇరిగేషన్ కంపెనీలకు మంత్రి తుమ్మల పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఎల్-నినో సవాళ్లకు డ్రిప్, తుంపర సేద్యమే పరిష్కార మార్గమని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ సచివాలయంలో మైక్రో ఇరిగేషన్ కంపెనీలతో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమావేశమయ్యారు. డ్రిప్ వ్యవస్థల ఏర్పాటును వేగవంతం చేయాలని ఆ కంపెనీలకు మంత్రి సూచించారు.

మిగతా2లో...

## రాష్ట్రంలో ఎక్కడా మంచినీటి సమస్య రాకూడదు

● మిషన్ భగీరథ ద్వారా ముందస్తు చర్యలు తీసుకోవాలి ● 15 రోజులకోమారు స్వయంగా సమీక్ష చేపడతా
● అధికారులను ఆదేశించిన మంత్రి



# జంతర్ మంతర్ ఆందోళనకు ముగింపు

(మొదటి పేజీ తరువాయి)

ప్రధాన్ రాజీనామాతో తమకు తొలి విజయం దక్కిందని అన్నారు. నిరసనల సందర్భంగా విద్యార్థులపై నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌లను ఎత్తేసేందుకు కేంద్రం అంగీకరించిందని అన్నారు. నీట్ పేపర్ లీక్ బాధిత కుటుంబాలకు రూ.1 కోటి పరిహారం ఇవ్వాలన్న డిమాండ్‌కు కేంద్రం సానుకూలంగా స్పందించిందని అన్నారు. తాము ఆశించిన చర్యలను కేంద్రం త్వరిత గతిన తీసుకుంటుందన్న విశ్వాసంతో ఆందోళనను విరమిస్తున్నామని అన్నారు. వ్యవహారానికి బాధ్యత వహిస్తూ ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలన్న ప్రధాన డిమాండ్ నెరవేరడంతోపాటు, మిగతా వాటినీ నెరవేర్చేందుకు కేంద్రం అంగీకరించిన నేపథ్యంలో నిరసనలు విరమిస్తున్నట్లు సీజేపీ ప్రకటించింది. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసిన అనంతరం కేంద్రంతో సీజేపీ నేతలు మరోసారి చర్చలు జరిపారు. అనంతరం కేంద్ర మంత్రులు జేపీ నడ్డా, జితేంద్ర సింగ్‌తో కలిసి సీజేపీ ప్రతినిధులు మీడియాతో మాట్లాడారు. నిరసనకారులపై నమోదైన కేసులను కొట్టివేయాలని కేంద్రాన్ని కోరినట్లు తెలిపారు. కేవలం దిల్లీలోనే కాకుండా దేశవ్యాప్తంగా నమోదైన కేసులను కొట్టివేయాలని కోరినట్లు చెప్పారు. నాలుగు రోజుల్లో కేసులు విత్‌డ్రా చేస్తామని కేంద్రం హామీ ఇచ్చింది. భవిష్యత్‌లోనూ కేసులతో వేధించబోమని స్పష్టత ఇచ్చింది. నీట్ లీక్ వల్ల ఆత్మహత్య చేసుకున్న కుటుంబాలకు పరిహారం ఇచ్చేందుకు, విద్యావ్యవస్థలో సమూల మార్పులకు కేంద్రం అంగీకరించిందని తెలిపారు. నిరసనకారులపై పెట్టిన కేసులు ఎత్తివేసేందుకు అంగీకరించినట్లు కేంద్ర మంత్రి జేపీ నడ్డా తెలిపారు.

దిల్లీ, భాజపా పాలిత రాష్ట్రాల్లో పెట్టిన కేసులను ఎత్తివేస్తామన్నారు. విద్యావ్యవస్థ, పరీక్షల్లో సమూల మార్పులు చేస్తామని ఇప్పటికే చెప్పాం. భవిష్యత్‌లో ఎవరినీ కేసులతో వేధించబోము. ఆత్మహత్య చేసుకున్న విద్యార్థుల కుటుంబాలకు అండగా ఉంటాం' అని జేపీ నడ్డా మీడియా ఎదుట హామీ ఇచ్చారు. ఈ నేపథ్యంలో ఆందోళన విరమిస్తున్నట్లు సీజేపీ ప్రతినిధులు ప్రకటించారు. ఆందోళనకారులు క్షేమంగా ఇళ్లకు చేరుకోవాలని కోరారు. సీజేపీ ప్రతినిధులతో కలిసి మీడియా సమావేశంలో పాల్గొన్న కేంద్ర మంత్రి జేపీ నడ్డా వారితో సుదీర్ఘంగా చర్చించామని అన్నారు. నీట్ ఆందోళనల్లో పాల్గొన్న విద్యార్థులపై కేసులు ఎత్తేస్తామని చెప్పారు. ఆత్మహత్య చేసుకున్న విద్యార్థులకు నిబంధనలకు లోబడి పరిహారం ఇస్తామని చెప్పారు. కేంద్ర మంత్రి పదవికి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాపై చేయడంపై సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే స్పందించారు. జంతర్ మంతర్ వేదికగా ఆయన మాట్లాడుతూ బొద్దింకల సత్తా అందరికీ తెలిసొచ్చిందని అన్నారు. నీట్ పేపర్ లీక్ బాధితులకు న్యాయం దక్కిందని వ్యాఖ్యానించారు. బొద్దింకలు ఒకసారి వస్తే వెళ్లగొట్టడం సాధ్యం కాదని వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. ఇది విద్యార్థుల విజయమని అన్నారు. తమని తాము బాద్షాలుగా భావిస్తున్న వారిని దారిలోకి తేవాల్సిన అవసరం ఉందని అన్నారు. యువత ఓట్లతోనే వారు నేడు అధికారంలో ఉన్నారని అన్నారు. ఎవరికీ భయపడాల్సిన అవసరం లేదని చెప్పారు. పాలకులను అదుపులో ఉంచాల్సిన అవసరం ఉందని కూడా ఉన్నారు. తాము పెట్టిన రెండు డిమాండ్స్ ఇంకా మిగిలే ఉన్నాయని దీప్కే అన్నారు. అవి సాధించేవరకూ ముందుకు సాగుతూనే ఉంటామని అన్నారు.

## చట్టసభల వయోపరిమితి 21 ఏళ్లకు తగ్గించాలి

(మొదటి పేజీ తరువాయి)

ఉందన్నారు. నీట్ పశ్నపత్రాల లీకేజీకి వ్యతిరేకంగా దిల్లీలో ఆందోళన చేపట్టిన విద్యార్థులపై జరిగిన దాడిని నిరసిస్తూ హైదరాబాద్‌లోని నెక్లెస్ రోడ్డులో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ నేతృత్వంలో పీపుల్స్ ప్లాజా నుంచి ఇందిరాగాంధీ విగ్రహం వరకు ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. కొన్ని దేశాల్లో అమల్లో ఉన్న విధంగా భారత్‌లోనూ 21 ఏళ్లకే ఎంపీలు, ఎమ్మెల్యేలుగా పోటీ చేసే అవకాశం రావాలన్నారు. రాహుల్ ప్రధాని అయితే.. చట్ట సభలకు పోటీ చేసే వయసు 21 ఏళ్లకు తగ్గుతుందన్నారు. దేశంలో 30శాతం ఉన్న యువత చట్టసభలకు వెళ్లాలని ఆకాంక్షించారు. విద్యార్థుల పోరాటం ఫలితంగానే కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేశారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. విద్యార్థులపై నమోదైన కేసులను వెంటనే తొలగించాలని, వారి విజయాన్ని కాంగ్రెస్ ఖాతాలో వేసుకోబోమని స్పష్టం చేశారు. విద్యార్థులపై పెట్టిన కేసులను వెంటనే తొలగించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం పార్లమెంట్‌లో కాంగ్రెస్ ఎంపీలంతా ఇదే నినాదాన్ని వినిపించాలని సూచించారు. విద్యార్థుల పోరాటం వల్లే కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేశారని, ఇది యువత సాధించిన విజయమని అన్నారు. విద్యార్థుల మొహాల్లో కనిపిస్తున్న ఆనందమే అసలైన విజయమని సీఎం రేవంత్ పేర్కొన్నారు. చప్పన్ ఇంచ్ ఛాతీ అంటూ గొప్పలు చెప్పుకునే నాయకత్వం.. దేశ యువత ముందు ఓడిపోయిందని విమర్శించారు. అయితే విద్యార్థులపై నమోదైన కేసులు ఇంకా తొలగించలేదని, వెంటనే వాటిని ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. నీట్ కారణంగా ప్రాణాలు కోల్పోయిన విద్యార్థుల కుటుంబాలను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పరామర్శించలేదని ఆరోపించారు. విద్యార్థుల సమస్యలను పరిష్కరించే వరకూ వారి తరఫున కాంగ్రెస్ పోరాటం కొనసాగిస్తుందని సీఎం స్పష్టం చేశారు. విద్యార్థుల పోరాటానికి కేంద్ర ప్రభుత్వం దిగివచ్చిందని పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. కేంద్రం మెడలు వంచినందుకే ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేశారని పేర్కొన్నారు.

# రియల్ ఎస్టేట్ రంగంపై గోబెల్స్ ప్రచారం నమ్మొద్దు

(మొదటి పేజీ తరువాయి)

40 శాతం వరకు ఎలాట్ల విక్రయాలు వృద్ధిచెందాయని అన్నారు. గడచిన పదేళ్లతో పోలిస్తే ఈ రెండున్నర ఏళ్లలో రెసిడెన్షియల్ మార్కెట్ విశేషంగా పెరిగిందని, దీనికి సంబంధించి తమ స్టాంప్స్ / రిజిస్ట్రేషన్ శాఖలో పెరిగిన రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ల సంఖ్యనే నిదర్శన మన్నారు. రియల్ ఎస్టేట్ పడిపోయిందని కొంత మంది పనిగట్టుకొని ఈ ప్రభుత్వంపై బురద చల్లేందు కు ఈ గోబెల్స్ ప్రచారం సాగిస్తున్నారని వాటిని పట్టించుకోవద్దని మంత్రి అన్నారు. 2004 నుంచి 2014 వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో నాటి కాంగ్రెస్ ముఖ్యమంత్రుల చొరవ కారణంగానే హైదరాబాద్ ఒక రోల్ మోడల్‌గా రూపొందిందని, వారి దూరదృష్టి వల్లే ఓఆర్ఆర్, అంతర్జాతీయ విమానాశ్రయం, ఐటి సెక్టార్ తదితరాలు 360 డిగ్రీల కోణంలో అభివృద్ధి చెందాయని వివరించారు. అందువల్లే హైదరాబాద్ ఇప్పుడు దేశంలోనే గాక ప్రపంచంలోనే అందరి దృష్టిని ఆకర్షిస్తోందని, ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారితో కలసి దావోస్ వెళ్లినపుడు అక్కడ కూడా అధికశాతం పారిశ్రామిక వేత్తలు హైదరాబాద్ లో పెట్టుబడులు పెట్టడానికి ఆసక్తి చూపుతున్నారన్నారు. హైదరాబాద్ నగరం పెట్టుబడులకు గమ్యస్థానం అవుతుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి దూరదృష్టితో ప్రణాళికా బద్ధంగా హైదరాబాద్ నగరాభివృద్ధికి చర్యలు చేపట్టారు. 7వేల కోట్లతో చేపడుతున్న మూసీ ప్రాజెక్ట్ సుందరీకరణ పట్టాలెక్కనుందని మంత్రి పొంగులేటి తెలిపారు. 28 కిలోమీటర్ల తొలి విడత అభివృద్ధికి వారం పది రోజుల్లో టెండర్లు పిలవబోతున్నామని చెప్పారు. అదేవిధంగా పాత బస్తీ తదితరాలను కలుపుతూ రెండవ విడతగా 76 కిలోమీటర్ల మేర 24వేల కోట్లరూపాయిల ఖర్చుతో మెట్రో విస్తరణ కార్యక్రమం ప్రారంభం కానుందని తెలిపారు. ఇవేగాక ట్రిబుల్ ఆర్ నుంచి ఓఆర్ఆర్ కలుపుతూ రేడియల్ రోడ్ల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధమవుతున్నాయని తెలిపారు.ప్రపంచంలోనే సుందరనగరమైన హైదరాబాద్ ను రియల్ ఎస్టేట్ రంగం పక్షాన కూడా మరింత అభివృద్ధి చెందడానికి రియల్ ఎస్టేట్ రంగ ప్రతినిధులు సహకారం అవసరమని, ప్రజలకు నమ్మకంగా, సకాలంలో ఎ÷-లాట్లను అందించి వారి అభిమానాన్ని చూరగొనాలని మంత్రి హితవు పలికారు. రాష్ట్రంలో భూముల భద్రత , భరోసా కల్పించేందుకు భూభారతి చట్టాన్ని తీసుకువచ్చామని , వీటిలో కొన్ని చిన్న చిన్నసమస్యలను సాఫ్ట్ వేర్ పరంగా 15-20 రోజుల్లో సరిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు. కేవలం రియల్ ఎస్టేట్ రంగం కోసమే గాకుండా పేదలకు ఇందిరమ్మ ఇళ్లు అందించేందుకు క్యూర్ పరిధిలో తొలివిడతగా లక్ష ఇందిరమ్మ ఇళ్లు అందించేందుకు నిర్ణయించామని, దీని తర్వాత దఫదఫాలు ఇళ్ల మంజూరు ఉంటుందని మంత్రి చెప్పారు. ప్రజలకు ఇళ్ల నిర్మాణానికి 2-3 లక్షల చదరపు అడుగుల స్థల సేకరణకు ప్రయత్నిస్తున్నామని చెబుతూ రియల్ ఎస్టేట్ రంగ ప్రతినిధుల కోరిక మేరకు ఫాస్ట్ ట్రాక్ సౌకర్యాన్ని కల్పించేందుకు ప్రయత్నిస్తామని మంత్రి పొంగులేటి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ఎంపీ రఘురామ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎల్‌నినోతో రైతులకు అండగా నిలవండి

(మొదటి పేజీ తరువాయి)

పెండింగ్‌లో ఉన్న డ్రిప్ పనులకు కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలన్నారు. బీఎంఎస్, బీఓక్యూలను పూర్తి చేసి వెంటనే అనుమతుల కోసం పంపాలని ఆదేశించారు. క్షేత్రస్థాయి పరిశీలన, పరిపాలనా అనుమతుల్లో జాప్యానికి తావివ్వొద్దని మంత్రి తుమ్మల సూచించారు. డ్రిప్ వ్యవసాయ పద్ధతిలో తక్కువ నీరు, విద్యుత్ ఉపయోగించి అధిక దిగుబడి సాధించవచ్చని మంత్రి తుమ్మల పేర్కొన్నారు. పంటల వైవిధ్యీకరణకు మైక్రో ఇరిగేషన్ కీలకమని అన్నారు. ఆయిల్‌పామ్ సాగుకు డ్రిప్ సదుపాయాలను వెంటనే కల్పించాలని మైక్రో ఇరిగేషన్ కంపెనీలకు హుకుం జారీ చేశారు. అవగాహన కార్యక్ర మాల్లో ఆయా కంపెనీలు తప్పనిసరిగా పాల్గొనాలని, పెండింగ్ బిల్లుల చెల్లింపునకు కృషి చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. గత రెండేళ్లలో మైక్రో ఇరిగేషన్ కంపెనీలకు కాంగ్రెస్ ప్రభుత్వం రూ.400 కోట్లు చెల్లించిందని ఈ సందర్భంగా వెల్లడించారు. కంపెనీల పనితీరుపై జిల్లాల వారీగా నిరంతర సమీక్ష నిర్వహిస్తామని పేర్కొన్నారు. సూక్ష్మ సాగునీటి విస్తరణలో దేశానికి తెలంగాణ ఆదర్శంగా నిలవాలని మంత్రి తుమ్మల ఆకాంక్షించారు.

## విద్యార్థుల పోరాటానికి తలొగ్గిన మోడీ

(మొదటి పేజీ తరువాయి)

మాత్రమే కాదని, ప్రజల గొంతుకకు లభించిన గౌరవమని పొన్నం ప్రభాకర్ అభిప్రాయపడ్డారు. ప్రజా సమస్యలను నిర్లక్ష్యం చేస్తే ఎంతటి ప్రభుత్వమైనా మూల్యం చెల్లించుకోక తప్పదని పేర్కొన్నారు. ఈ రోజు దిగివచ్చిన ప్రభుత్వం రేపు గ్దదె దిగక తప్పదని కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. విద్యార్థుల ఆకాంక్షలను విస్మరించిన ప్రభుత్వాలకు ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని అన్నారు.కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా విద్యార్థుల ఉద్యమానికి, కాంగ్రెస్ పార్టీతో పాటు బీజేపీయేతర రాజకీయ పక్షాల పోరాటానికి దక్కిన విజయమని టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. విద్యార్థుల భవిష్యత్‌కు సంబంధించిన అంశాల్లో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో దేశవ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తాయని, వాటి ఫలితంగానే ఈ పరిస్థితి వచ్చిందన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజల గొంతుకను ప్రభుత్వం గౌరవించక తప్పదని, విద్యార్థుల హక్కుల పరిరక్షణ కోసం కాంగ్రెస్ పోరాటం కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ తన పదవి కాపాడుకోవడానికే కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌తో రాజీనామా చేయించారని ప్రభుత్వ విప్ అద్దంకి దయాకర్ విమర్శించారు. నీట్ పరీక్ష లీక్ జరిగినప్పుడే కేంద్ర ప్రభుత్వం స్పందించి ఉంటే పరిస్థితి ఇంత వరకూ వచ్చేదే కాదన్నారు. మూడు నెలల పాటు ఎందుకు తాత్సారం చేశారని ప్రశ్నించిన ఆయన.. విద్యార్థులపై పెరిగిన ఒత్తిడి, నిరసనల కారణంగానే ఈ నిర్ణయం తీసుకున్నారని అన్నారు. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా విద్యార్థుల పోరాటానికి దక్కిన విజయమని పేర్కొన్నారు. యువత తమ దమ్ము ఏంటో నిరూపించారని, వారి పోరాట ఫలితంగానే కేంద్ర ప్రభుత్వం దిగివచ్చిందని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. ఉద్యమంలో పాల్గొన్న యువతపై నమోదైన కేసులను వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఆందోళనల నేపథ్యంలో ప్రాణాలు కోల్పోయిన విద్యార్థుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలవాలని కోరారు. భవిష్యత్తులో పేపర్ లీకులు జరగకుండా కఠిన చర్యలు తీసుకుని విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా దేశ విద్యార్థులు, యువత పోరాటానికి దక్కిన విజయమని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ అన్నారు. ఈ పరిణామంతో బీజేపీ పతనం ప్రారంభమైందని వ్యాఖ్యానించారు. విద్యార్థుల సమస్యలపై కేంద్ర ప్రభుత్వం స్పందించాలని, నీట్ ప్రశ్నపత్రాల లీక్‌పై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు. యువతకు న్యాయం జరిగే వరకు రాహుల్ గాంధీ, కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని స్పష్టం చేశారు. విద్యార్థుల సమస్యలను అర్థం చేసుకుని పరీక్షల నిర్వహణలో లోపాలను సరిదిద్దాలని కేంద్రాన్ని కోరారు.

# ప్రహ్లాద్ జోషికి విద్యాశాఖ అప్పగింత

- ధర్మేంద్రప్రధాన్ రాజీనామా ఆమోదం

**న్యూఢిల్లీ,జులై 25 (పిసిడబ్ల్యూ న్యూస్):** ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా అనంతరం విద్యాశాఖ బాధ్యతలను కేంద్ర ప్రభుత్వం మరో మంత్రి ప్రహ్లాద్ జోషికి అప్పగించింది. ప్రస్తుతం కన్స్యూమర్ ఎఫైర్స్ శాఖ మంత్రిగా ఉన్న ఆయనకు అదనపు బాధ్యతలు అప్పగించింది. ప్రధాని సలహా మేరకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రహ్లాద్ జోషికి విద్యాశాఖను కేటాయిస్తూ ఆదేశాలు జారీ చేశారు. ఇక ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాను కూడా రాష్ట్రపతి ఆమోదించారు. కర్ణాటకలోని ధార్వాడ్ ప్రాంతానికి ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రహ్లాద్ జోషి.. ఆహార, ప్రజాసరఫరా వ్యవహారాలు, పునరుత్పాదక ఇంధన శాఖ వ్యవహారాలను కూడా పర్యవేక్షిస్తున్నారు. భారత్ చొరవతో ఏర్పాటు చేసిన ఇంటర్నేషనల్ సోలార్ అలయన్స్‌కు ప్రెసిడెంట్‌గా ఉన్నారు.

# ఇది ముమ్మాటికీ విద్యార్థుల విజయం

**న్యూఢిల్లీ,జులై 25 (పిసిడబ్ల్యూ న్యూస్):** నీట్ పేపర్ లీక్‌కు వ్యతిరేకంగా కాక్రోచ్ జనతా పార్టీ చేపట్టిన ఆందోళనల నేపథ్యంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తన పదవికి రాజీనామా చేశారు. దీనిపై సీజేపీ హర్షం వ్యక్తం చేసింది. 'ఇది విద్యార్థుల విజయం' అంటూ ఎక్స్‌లో పోస్ట్ చేసింది. ప్రధాన్ రాజీనామాతో దిల్లీలోని జంతర్ మంతర్ వద్ద విద్యార్థులు సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే మాట్లాడుతూ.. 'శాంతియుతంగా చేసే ఏ ఆందోళనతో అయినా లక్ష్యం తప్పకుండా నెరవేరుతుంది. దీన్ని గాంధీజీ నుంచి నేర్చుకున్నా. ఈ దేశ యువత శాంతియుత నిరసనలు వృథాగా పోలేదు. విద్యార్థుల పోరాటం ఫలించింది. వారి సత్తా ఏంటో తెలిసింది. ఈ విజయం విద్యార్థులందరిది. ప్రజాస్వామ్యం అంటే ఇదే అని ఆనందం వ్యక్తం చేశారు. మాకు రాజకీయాలు అవసరం లేదు. మా డిమాండ్లలో ఒకటి నెరవేరింది. మిగతా రెండూ నెరవేరే వరకు వేచి చూస్తాం. విద్యార్థులపై దాడి చేసిన పోలీసులపై చర్యలు తీసుకోవాలి. విద్యార్థులపై పెట్టిన అన్ని కేసులు పూర్తిగా ఎత్తివేయాలి. విద్యావ్యవస్థను ప్రక్షాళన చేసే వరకు ఈ ఉద్యమం ఆగదు. ఈ సాయంత్రం 6.30 గంటలకు కొవ్వొత్తులతో ర్యాలీ చేద్దాం అని సీజేపీ నేతలు యువతకు పిలుపునిచ్చారు.

## పదవులు తాత్కాలికం, ప్రజల విశ్వాసమే అంతిమం: బండి

(మొదటి పేజీ తరువాయి)

కలిగి ఉండటం. భాజపా దాన్నే పాటిస్తుంది. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా పార్టీ విలువలను ప్రతిబింబిస్తుంది. ఇన్నేళ్లపాటు దేశసేవలో భాగమైనందుకు ధర్మేంద్ర ప్రధాన్‌కు ధన్యవాదాలు' అని ఎక్స్‌లో పోస్టు చేశారు.

## అధికారంలో ఉన్నవారి కంటే ప్రజాశక్తి ఎప్పుడూ గొప్పదే

(మొదటి పేజీ తరువాయి)

సీజేపీ నేతలను చర్చలకు కూడా ఆహ్వానించింది. ఈ నేపథ్యంలో మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎక్స్ వేదికగా స్పందించారు. అధికారంలో ఉన్నవారి కంటే ప్రజల శక్తి ఎప్పుడూ గొప్పది. జెన్ జి ఎక్స్ ఖాతాలో ట్వీట్ చేశారు. ఢిల్లీలో విద్యార్థులు, యువతపై కేంద్ర ప్రభుత్వం చేసిన దాష్టీకానికి వ్యతిరేకంగా బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద శుక్రవారం నిర్వహించిన భారీ నిరసన కార్యక్రమానికి మహానగరంతో పాటు రాష్ట్ర నలుమూలల నుంచి వేలాది మంది యువతీ యువకులు దండుకట్టి తరలివచ్చారని తెలిసిందే. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హాజరై భావోద్వేగంతో ప్రసంగించారు. 'పరీక్ష పే చర్చ పెట్టిన మీరు పేపర్ లీకేజీలపై ఎందుకు పెట్టలేదు? ఏటా 2 కోట్ల ఉద్యోగాల హామీ ఏమైంది?' అని కేంద్రాన్ని నిలదీశారు. ఢిల్లీలో పిల్లలపై దాడులను చూస్తుంటే ఇద్దరు పిల్లల తండ్రినైన తన మనస్సు చలించిపోతున్నదని ఆవేదన వ్యక్తంచేశారు. మోదీ, రేవంత్ ప్రభుత్వాలపై తనదైన శైలిలో పంచులు విసిరారు. ఢిల్లీలో యువతపై మోదీ సర్కార్ సాగిస్తున్న దమనకాండను కండ్లకుకట్టారు. రేవంత్ దాగుడు మూతలను ఎత్తిచూపారు. ఢిల్లీ వీధుల్లో న్యాయం కోసం పోరాడుతున్న యువకులపై ఉగ్రవాదులు, దేశద్రోహులు, పాకిస్థాన్ నుంచి నిధులు వస్తున్నాయని అడ్డగోలుగా మాట్లాడుతున్నారని కేటీఆర్ మండిపడ్డారు. నిజంగానే కేంద్రానికి బాధ్యత ఉంటే ఉద్యమిస్తున్న విద్యార్థుల వద్దకెళ్లి చర్చలు జరిపి సమస్యను పరిష్కరించాల్సి ఉండేదన్నారు.

# రాష్ట్రంలో ఎక్కడా మంచినీటి సమస్య రాకూడదు

- మిషన్ భగీరథ ద్వారా ముందస్తు చర్యలు తీసుకోవాలి
- 15 రోజులకోమారు స్వయంగా సమీక్ష చేపడతా
- అధికారులను ఆదేశించిన మంత్రి సీతక్క



**హైదరాబాద్,జులై 25 (పిసిడబ్ల్యూ న్యూస్):** దేశవ్యాప్తంగా ఎల్ నీనో పరిస్థితులు నెలకొన్నాయని, ఆ ప్రభావం తెలంగాణ రాష్ట్రంపై కూడా ఉందని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క తెలిపారు. రాబోయే వేసవి పరిస్థితులు , నీటి ఎద్దడిని దృష్టిలో ఉంచుకుని మిషన్ భగీరథ అధికారులు అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాలని ఆదేశించారు. రాబోయే వంద రోజుల పాటు రాష్ట్రంలో ఎక్కడా తాగునీటి కొరత రాకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నామని, నీటి సరఫరాపై ప్రతి 15 రోజులకు ఒకసారి తాను స్వయంగా సమీక్ష నిర్వహిస్తానని స్పష్టం చేశారు. విధుల పట్ల అశ్రద్ధ లేదా అలసత్వం వహిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సదుపాయానికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వ గైడ్‌లైన్స్ కూడా ఉన్నాయని మంత్రి గుర్తుచేశారు. గ్రామాల్లో ఎక్కడైనా అత్యవసరంగా తాగునీటి సమస్య తలెత్తితే 16వ ఆర్థిక సంఘం నిధులను ఉపయోగించి ప్రత్యామ్నాయ సరఫరా ఏర్పాట్లు చేయాలని సూచించారు. స్థానిక నీటి వనరులను మరింత మెరుగుపరచాలని, నిరుపయోగంగా ఉన్న బోర్వెల్స్‌కు వెంటనే మరమ్మతులు చేసి సిద్ధంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. క్షేత్రస్థాయిలో సమస్యలున్న గ్రామాలను గుర్తించి, వారం రోజుల్లోగా ప్రత్యామ్నాయ ప్రణాళికలు రూపొందించాలని స్పష్టం చేశారు. మండలాల వారీగా అధికారులు నిరంతరం తనిఖీలు చేపట్టాలని, ఎక్కడా సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని మంత్రి ఆదేశించారు. ఏదైనా పైప్‌లైన్ లీకేజీలు లేదా రిపేర్ల కారణంగా ఒక రోజు నీటి సరఫరా నిలిచిపోతే, ఆ విషయాన్ని గ్రామస్తులకు ముందుగానే సమాచారం అందించాలని సూచించారు. దీనివల్ల ప్రజలు ముందస్తుగా నీటిని నిల్వ చేసుకుని సిద్ధంగా ఉండే అవకాశం ఉంటుందన్నారు. ఎల్ నీనో తీవ్రత దృష్ట్యా మిషన్ భగీరథ ఇంజనీర్లు , అసిస్టెంట్ ఇంజనీర్లు మరింత జవాబుదారీతనంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. మిషన్ భగీరథతో ఇంకా అనుసంధానం కాని ఆదివాసీ, గిరిజన గ్రామాల్లో ఏఈలు స్వయంగా పర్యటించి వారం రోజుల్లో నివేదిక సమర్పించాలని సీతక్క ఆదేశించారు. ప్రతి మండలంలో ఏఈలు స్థానిక సర్పంచ్‌లతో సమావేశమై మంచినీటి సరఫరా తీరుపై సమీక్షించాలని చెప్పారు. గతంలో కూడా ఎల్ నీనో పరిస్థితులు ఉన్నప్పటికీ సమర్థవంతంగా పనిచేసి నీటి ఎద్దడి లేకుండా చూశామని, ఇప్పుడు కూడా అదే పట్టుదలతో పనిచేయాలని కోరారు. 'జలసిరి' కార్యక్రమాన్ని విజయవంతం చేస్తూ వర్షపు నీటిలోని ప్రతి బొట్టునూ ఒడిసిపడితే భవిష్యత్తులో ఇలాంటి తాగునీటి సమస్యలను శాశ్వతంగా అధిగమించవచ్చని మంత్రి సీతక్క పేర్కొన్నారు.

# కాకతీయ ప్రభుత్వ కళాశాల తెలుగు విభాగం ఆధ్వర్యంలో విస్తృతోపన్యాసం

**హనుమకొండ జులై 25 (పిసిడబ్ల్యూ న్యూస్):** కాకతీయ ప్రభుత్వ కళాశాల తెలుగు విభాగం ఆధ్వర్యంలో ఈరోజు విద్యార్థులు కొరకు విస్తృతోపన్యాసాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల సిద్దిపేట ఆచార్యులు డాక్టర్ మట్టా సంపత్ కుమార్ రెడ్డి గారు హాజరై ' తెలంగాణ తెలుగు - కావ్య ప్రయోగం ' అనే అంశంపై ప్రసంగించారు.విద్యార్థులు తెలంగాణ సాహిత్యాన్ని, జాతీయాలను, జానపద సాహిత్యాన్ని విస్తృతంగా అధ్యయనం చేయాలని ఆచార్య మట్టా సంపత్కుమార్ రెడ్డి గారు విద్యార్థులకు ఉపదేశించారు. భారత దేశంలో భోగోళికంగా, చారిత్రకంగా హిమాలయాల కంటే అత్యంత ప్రాచీనమైన ప్రాంతాలు తెలంగాణలో ఉన్నాయని, తెలంగాణ ప్రాంతంలో గోదావరి పరివాహక నాగరికత అత్యంత పురాతన మైనదని పేర్కొన్నారు. నన్నయ మహాభారతం



ప్రయోగాలు ఇప్పటికీ అదే అర్థాల్లో తెలంగాణ ప్రాంత ంలో వాడుకలో ఉన్నాయని పేర్కొన్నారు. నన్నయ ఉపయోగించిన అవ్వ ప్రయోగం ఇవాల్టికి తెలంగా ణలో స్త్రీ వాచకం, బంధువాచకం, గౌరవ వాచకం అర్థాల్లో ప్రయోగంలో ఉందని పేర్కొన్నారు. తెలంగా ణ భాషలో అక్క, అన్న పదాలు గౌరవార్థంలో వాడుతామని అన్నారు. అనేక నూతన సాహిత్య ప్రక్రియలు తెలంగాణ నుండి వెలువడ్డాయనీ, కాకతీ యుల కాలంలో గొప్ప కవి పండితుల గోష్టి జరిగిన ట్లుగా, ప్రసిద్ధ సాహిత్యం వెలువడినట్లుగా సాహిత్య చరిత్రకు ఆధారాలు మనకు కనిపిస్తున్నారు. తెలుగు ప్రాంతాలను పరిపాలించిన ప్రసిద్ధ రాజ వంశాలు అయినటువంటి శాతవాహనులు, ఇక్ష్వాకులు, విష్ణుకుండినులు, కాకతీయులు, అసఫ్ జాహీలు సంబంధించిన మూలాలు తెలంగాణ ప్రాంతంలోనే ఉన్నాయని పేర్కొన్నారు. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఏర్పాటు కన్నా ముందుగానే బిరుదురాజు రామరాజు గారు రాసినటువంటి వ్యాసంలో హైదరాబాద్ భాష అంతా విస్తరిస్తేనే ఆంధ్రప్రదేశ్ మనగలు.

# సీతారామ ప్రాజెక్టు పనులను వేగవంతం చేయాలి

**• అధికారులతో**

**సబ్ కలెక్టర్ సమీక్షా సమావేశం**

**కల్లూరు, జులై 25 (పిసిడబ్ల్యూ న్యూస్) :** కల్లూరులోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో సీతారామ ఎత్తిపోతల పథకం పనుల పురోగతిపై సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రెవెన్యూ, నీటిపారుదల, మరియు అటవీ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. సమావేశములో ముఖ్యంగా భూసేకరణ ప్రక్రియ ప్రాజెక్టు పరిధిలోని కాలువలు, డిస్ట్రిబ్యూటరీల నిర్మాణానికి సంబంధించి భూసేకరణ పురోగతిని, పరిహారం పంపిణీ వివరాలను సబ్ కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అంతర్‌శాఖల సమన్వయం రెవెన్యూ, ఇరిగేషన్, ఫారెస్ట్ అధికారులు





పరస్పర సమన్వయంతో పనిచేసి పెండింగ్‌లో ఉన్న క్లియరెన్సులను, భూ పరిశీలన నివేదికలను వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు.రైతుల సమస్యల పరిష్కారం కోసం ప్రాజెక్టు పరిధిలో భూములు కోల్పోతున్న రైతులకు పరిహారం అందించడంలో ఎలాంటి జాప్యం జరగకుండా చూడాలని, స్థానిక ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలని స్పష్టం చేశారు.నిర్ణీత వ్యవధిలో పనులు విషయంలో కాలువల నిర్మాణ పనులు నిర్దేశిత కాలపరిమితిలోగా పూర్తయ్యేలా క్షేత్రస్థాయి సిబ్బంది పర్యవేక్షించాలని సూచించారు. కల్లూరు తాసిల్దార్ బ్రహ్మేశ్వరరావు, ఆయా మండలాల అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సహాయంతో సొంతింటి కల సాకారం చేసుకోవాలి

**- లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేసుకోవాలి**

**- ప్రతి సోమవారం నిర్మాణ దశకు అనుగుణంగా బిల్లులు నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో జమ**

**- ఈర్లపూడి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతి పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్**

**ఖమ్మం ప్రతినిధి, జూలై 25 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ఈర్లపూడి గ్రామంలో లబ్దిదారులకు మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల కు ప్రభుత్వ అర్థిక సహాయాన్ని వినియోగించుకొని త్వరితగతిన ఇంటి నిర్మాణాలు పూర్తి చేసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ అన్నారు.శనివారం ఖమ్మం నియోజకవర్గం రఘునాథపాలెం మండలంలో జిల్లా కలెక్టర్ విస్తృతంగా పర్యటించారు. ఈర్లపూడి గ్రామంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతి పనులను క్షేత్ర స్థాయిలో జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. నిర్మాణంలో ఉన్న ఇళ్లను ఒక్కొక్కటిగా సందర్శించి, పనుల పురోగతిని ప్రత్యేకంగా పరిశీలించారు. లబ్ధిదారులతో నేరుగా



మాట్లాడి నిర్మాణంలో ఎదురవుతున్న సమస్యలు, అవసరాలు తెలుసుకుని పలు సూచనలు చేశారు. లబ్ధిదారులు ఇళ్లు త్వరితగతిన పూర్తయ్యేలా పనులను వేగవంతం చేసేలా అధికారులు సహకారం అందించాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ.. ఈర్లపూడి గ్రామంలో మొదటి విడుతలో 160 ఇండ్లు మంజూరు అయినట్లు తెలిపారు. ఇప్పటి వరకు 98 ఇండ్లు పూర్తి అయిన్నాయని, 62 ఇండ్లు వివిధ దశలలో నిర్మాణాలు ఉన్నాయని, ఎక్కువ వరకు గోడల నిర్మాణం పూర్తయి, స్లాబ్ దశలో, నిర్మాణం ఉన్నాయని, లబ్దిదారులకు నిర్మాణంలో ఏలాంటి ఆర్థిక ఇబ్బందులు లేకుండా పూర్తయిన దశల ప్రకారం ప్రతి సోమవారం బిల్లులను ప్రభుత్వం నేరుగా బ్యాంక్ ఖాతాకు జమచేస్తున్నామని కలెక్టర్ వివరించారు. ఇండ్లు పూర్తి అయిన తర్వాత మొత్తంగా ఐదు లక్షల రూపాయలు ప్రభుత్వ అర్థిక సాయం లబ్ధిదారుల ఖాతాలో జమచేస్తున్నట్లు కలెక్టర్ అన్నారు. ఇప్పటికే అర్హులై పునాది స్థాయి వరకు కట్టుకోలేని వారికి మహిళా సంఘాల ద్వారా రుణం ఇప్పించామని కలెక్టర్ గుర్తుచేశారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో ఎటువంటి జాప్యం లేకుండా రెవెన్యూ, గ్రామపంచాయతీ, హౌసింగ్ తదితర శాఖలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అవసరమైన నిర్మాణ సామగ్రి, సాంకేతిక సహాయం, బిల్లుల చెల్లింపుల్లో ఎలాంటి ఆలస్యం జరగకుండా ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రభుత్వం నిర్దేశించిన గడువులోనే నిర్మాణాలు పూర్తిచేసి లబ్ధిదారులు తమ సొంతింటిలో గృహప్రవేశం చేసేలా చర్యలు చేపట్టాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.ప్రభుత్వం పేదల గృహ కలను సాకారం చేయడంలో అత్యంత ప్రాధాన్యతతో పనిచేస్తోందని, లబ్ధిదారులు కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని నాణ్యతతో కూడిన శాశ్వత గృహాలను నిర్మించుకోవాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. కలెక్టర్ తనిఖీ సందర్భంగా హౌజింగ్ పిడి భూక్యా శ్రీనివాస్, ఈఈ జగ్గారావు, రఘునాథపాలెం తహసీల్దారు శ్వేత, ఎంపీడీవో అశోక్, ఈర్లపూడి సర్పంచ్ గీతా దేవ్ సింగ్, హౌసింగ్ ఏఈ లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వారంతపు సంతను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**నేరుగా విక్రయించేందుకు రైతులకు అవకాశం**

**ఏటూరునాగారం సర్పంచ్ కాకులమర్రి శ్రీలత లక్ష్మణ్‌బాబు**

**ఏటూరునాగారం రూరల్ :జూలై 25 (పిసిడబ్ల్యూ న్యూస్) :** రైతులు తమ వ్యవసాయ ఉత్పత్తులను నేరుగా వినియోగదారులకు విక్రయించే అవకాశం కల్పించడంతో పాటు స్థానిక వ్యాపారులకు ఉపాధి అవకాశాలు పెంచడమే వారాంతపు సంత లక్ష్యమని మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ కాకులమర్రి శ్రీలత లక్ష్మణ్‌బాబు తెలిపారు. ములుగు జిల్లా ఏటూరునాగారం మండల కేంద్రంలోని మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో శనివారం తొలి ఏకాదశి సందర్భంగా వారాంతపు సంతను ఘనంగా ప్రారంభించారు. ప్రతి శనివారం గ్రామపంచాయతీ కార్యాలయం నుంచి కూరగాయల మార్కెట్ మీదుగా బోద్రాయి వరకు, అక్కడి నుంచి చేపల మార్కెట్ వరకు సంత నిర్వహించనున్నట్లు తెలిపారు.**రైతులకు, వ్యాపారులకు లాభం** వారాంతపు సంతతో రైతులు మధ్యవర్తుల ప్రమేయం లేకుండా తమ ఉత్పత్తులను విక్రయించుకునే అవకాశం లభిస్తుందని, స్థానిక వ్యాపారులకు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని పేర్కొన్నారు. ప్రజలకు నాణ్యమైన వస్తువులు ఒకేచోట అందుబాటులోకి రావడంతో పాటు గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు కూడా ఊతం లభిస్తుందని తెలిపారు. ప్రారంభోత్సవంలో గ్రామ పెద్దలు, వార్డు సభ్యులు, రైతులు, వ్యాపారులు, మహిళలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. స్థానికులు వారాంతపు సంతను స్వాగతిస్తూ, ఏటూరునాగారం అభివృద్ధిలో ఇది కీలక ముందడుగని అభిప్రాయపడ్డారు.






# అంతర్జాతీయ వేదికపై ప్రశంసలు పొందిన 'ఫెర్టీ9' వరంగల్ ఫెర్టిలిటీ సెంటర్

**హనుమకొండ జులై 25 (పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రపంచ ఐవీఎఫ్ దినోత్సవాన్ని పురస్కరించుకుని, తెలుగు రాష్ట్రాల్లో ప్రముఖ ఫెర్టిలిటీ నెట్‌వర్క్‌గా పేరుపొందిన 'ఫెర్టీ9' అంతర్జాతీయ స్థాయిలో విశిష్ట గుర్తింపు సాధించింది. ఇటీవల జరిగిన అంతర్జాతీయ ప్రసిద్ధ సదస్సుల్లో ఫెర్టీ9 క్లినికల్ బృందం తమ పరిశోధనా పత్రాలను సమర్పించి, తెలంగాణ వైద్య రంగానికి గర్వకారణంగా నిలిచింది.ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ... సంతానలేమితో బాధపడుతున్న దంపతుల కోసం 'నీడిల్-ఫ్రీ IVF' విధానాన్ని తమ 11 కేంద్రాల్లో అందుబాటులోకి తెచ్చినట్లు తెలిపారు. ఇది రోజువారీ ఇంజెక్షన్ల వల్ల కలిగే నొప్పి, ఆందోళనను తగ్గిస్తుందని చెప్పారు. ఐవీఎఫ్ విజయశాతాన్ని పెంచడానికి, ఇంప్లాంటేషన్ వైఫల్యాలను నివారించడానికి కృత్రిమ మేధస్సు (AI) ఆధారిత పరిశోధనలు వేగవంతం చేశారు. పదే పదే గర్భస్రావాలు కావడం, చికిత్స వైఫల్యాలను నివారించడం లక్ష్యంగా త్వరలోనే ఒక ప్రత్యేక 'సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్'ను ఏర్పాటు చేయనున్నారు.తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లలోని 11 కేంద్రాల ద్వారా అత్యాధునిక వైద్య సాంకేతికత, అనుభవజ్ఞులైన వైద్యులతో ఫెర్టీ9 సేవలు అందిస్తోంది. వరంగల్‌లోని ఫెర్టీ9 సెంటర్ ద్వారా ఇప్పటికే వేలాది మంది దంపతులు తల్లిదండ్రులయ్యే ఆనందాన్ని పొందారని సంస్థ తెలిపింది.

# ఘనంగా ఏకలవ్య జయంతి వేడుకలు



**ఏటూరునాగారం,జులై 25 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఈతొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని శనివారం ఏటూరునాగారం ఐటీడీఏ ఆధ్వర్యంలోని కొమురం భీం విగ్రహం వద్ద తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం ఆధ్వర్యంలో ఏకలవ్య జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం ఏటూరునాగారం మండల అధ్యక్షుడు జగన్నాథం రాంబాబు, ముఖ్య అతిథిగా హాజరైన పేసా కోఆర్డినేటర్ కొమరం ప్రభాకర్, ఆదివాసి పెద్దలు కొమరం లక్ష్మణరావు, కాక భాస్కర్‌లు కలిసి ఏకలవ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం మండల అధ్యక్షుడు జగన్నాథం రాంబాబు మాట్లాడుతూ ఆదివాసీ తెగల సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షిస్తూ కొమురం భీం, ఏకలవ్యల పోరాట స్ఫూర్తిని భావితరాలకు చాటిచెప్పాలని అన్నారు. వారి ఆశయ సాధన కోసం భవిష్యత్తులోనూ ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లకొండ ఎల్లస్వామి, మండల ప్రధాన కార్యదర్శి జగన్నాథం నాగసాగర్, మహిళా అధ్యక్షురాలు శ్రీరాములు సారమ్మ, సుల్తాన్ సారమ్మ, కేతిరి చిన్నరాములు, సుల్తాన్ రాజయ్య, కేతిరి తిరుపతి, కేంసర్తి రమేష్, పులిచేరి రవి, రాయపురం మహేందర్, సాల్ల రాములు, సాల్ల లక్ష్మయ్య, కేంసర్తి నగేష్, కేతిరి సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా జెన్ జీ విద్యార్థులు సాధించిన చారిత్రాత్మక విజయం

**- మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య**



**సత్తుపల్లి, జూలై 25 (పిసిడబ్ల్యూ న్యూస్) :** కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా దేశవ్యాప్తంగా జెన్ జీ విద్యార్థులు సాధించిన చారిత్రాత్మక విజయమని మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పేర్కొన్నారు. తరం మారింది దేశ యువతరం మేల్కొంది అని ఆయన అన్నారు. ప్రజాస్వామ్యబద్ధంగా శాంతియుతంగా విద్యార్థులు సాగించిన ఉద్యమం ముందు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తలవంచాల్సి వచ్చిందని పేర్కొన్నారు. విద్యార్థులపై అణిచివేత చర్యలకు పాల్పడిన ప్రభుత్వం చివరకు ప్రజా ఒత్తిడికి లొంగి వెనక్కి తగ్గడం ప్రజాస్వామ్య విజయానికి నిదర్శనమని అన్నారు. విద్యార్థుల డిమాండ్లలో న్యాయం ఉందనే విశ్వాసంతో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తన జన్మదిన వేడుకలను సైతం పక్కనబెట్టి వేలాది మంది జెన్ జీ విద్యార్థులకు అండగా నిలిచారని సండ్ర వెంకట వీరయ్య కొనియాడారు. యువత సమస్యలను తమ సమస్యలుగా భావించి పోరాటానికి సంఘీభావం తెలపడం నాయకత్వానికి నిదర్శనమని అన్నారు.దేశ భవిష్యత్తును తీర్చిదిద్దే యువత సమాజంలో సానుకూల మార్పు తీసుకురావడానికి ముందుకు రావడం అభినందనీయమని, ప్రజాస్వామ్య పద్ధతిలో పోరాడి విజయాన్ని సాధించిన ప్రతి విద్యార్థికి హృదయపూర్వక అభినందనలు మరియు ధన్యవాదాలు తెలియజేస్తున్నామని మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పేర్కొన్నారు.

# సీరోల్ మండల ఎస్టీ సెల్ అధ్యక్షులుగా దీరవత్ వీరన్న నాయక్




**సీరోల్ జూలై 25 (పిసిడబ్ల్యూ న్యూస్) :**మండలం కాంగ్రెస్ పార్టీ డి సి సి ఎస్టీ సెల్ అధ్యక్షులు బానోత్ ప్రసాద్ నాయక్ ఆధ్వర్యంలో సీరోల్ మండల ఎస్టీ సెల్ అధ్యక్షులుగా దీరవత్ వీరన్న నాయక్ కు నియామక పత్రం అందజేయడం జరిగింది. .అదేవిందగా దీరవత్ వీరన్న నాయక్ మాట్లాడుతూ సీరోల్ మండల ఎస్టీ సెల్ అధ్యక్షులుగా ఈ అవకాశం ఇచ్చిన జిల్లా అధ్యక్షుల కు, డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ జాటోత్ రామచంద్రూనాయక్, మహబూబాబాద్ డిసిసి ప్రెసిడెంట్ భూక్యా ఉమా మురళి నాయక్, వీరి ఆశీస్సులు ఎప్పటికీ ఉండాలని కోరుతూ ప్రత్యేక హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

PCW తెలుగు దినపత్రిక ఆదివారం 26 జులై 2026

## ఏకాదశి సందర్భంగా ఆలయాల్లో మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ప్రత్యేక పూజలు



**సత్తుపల్లి, జూలై 25 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ఆషాఢ శుద్ధ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య సత్తుపల్లి పట్టణంలోని ద్వారకాపురి కాలనీలో వెలసిన శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారిని, సత్తుపల్లి మండలం కొత్తూరు గ్రామంలోని శ్రీ శ్రీ శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారిని భక్తిశ్రద్ధలతో దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇరు ఆలయాల అర్చకులు స్వామివారి శేషవస్త్రం, తీర్థప్రసాదాలను అందజేసి ఆశీర్వదించారు. ఆలయ కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ను శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం సండ్ర వెంకట వీరయ్య మాట్లాడుతూ, ఆషాఢ శుద్ధ ఏకాదశి పర్వదినాన్ని ప్రజలందరూ అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ, సత్తుపల్లి నియోజకవర్గ ప్రజలందరికీ తొలి ఏకాదశి శుభాకాంక్షలు తెలియజేశారు. శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారి అనుగ్రహంతో రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం, సుఖశాంతులతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాల్లో మాజీ మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, శీలపురెడ్డి హరికృష్ణ రెడ్డి, మల్లూరి అంకంరాజు, కోటగిరి వెంకటరావు, ఒగ్గు జగ్గారెడ్డి, అద్దంకి అనిల్, చంద్ పాషా, పర్వతనేని వేణు, ఐనంపూడి సత్యం, జొన్నలగడ్డ విజయ్, సుంకర వాసు తదితరులు పాల్గొన్నారు.


# వికలాంగుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట: ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణ





**తిమ్మాపూర్, జూలై 25 (పిసిడబ్ల్యూ న్యూస్):** వికలాంగుల సంక్షేమం, వారి ఆత్మగౌరవంతో కూడిన జీవనానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని మానకొండూరు ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డా. కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. శనివారం తిమ్మాపూర్ మండలం నుస్తులాపూర్ గ్రామంలో రూ. 10 లక్షల వ్యయంతో నిర్మించనున్న వికలాంగుల పునరావాస కేంద్రం భవనానికి ఆయన భూమిపూజ చేసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, సమాజంలోని అన్ని వర్గాల ప్రజల అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. వికలాంగుల పట్ల చిన్నచూపు ఉండకూడదని, వారికి గౌరవప్రదమైన జీవనం అందించేందుకు ప్రభుత్వం పలు సంక్షేమ చర్యలు అమలు చేస్తోందన్నారు. వికలాంగుల సంఘాల సమావేశాలు, శిక్షణ కార్యక్రమాలు, సంక్షేమ కార్యక్రమాల నిర్వహణకు ఈ పునరావాస కేంద్రం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. సమాజంలో ప్రతి ఒక్కరికీ సమాన అవకాశాలు కల్పించేందుకు అవసరమైన మౌలిక వసతుల అభివృద్ధిపై ప్రభుత్వం నిరంతరం దృష్టి సారిస్తోందన్నారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో ప్రజలకు అవసరమైన అభివృద్ధి పనులను దశలవారీగా చేపడుతున్నామని, ప్రజల సహకారంతో మరిన్ని సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తామని ఎమ్మెల్యే వెల్లడించారు. వికలాంగుల సంక్షేమ కేంద్రానికి సొంత భవనం నిర్మించడం నియోజకవర్గంలో ఇదే తొలిసారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నుస్తులాపూర్ సర్పంచ్ తుమ్మనపల్లి సంధ్య శ్రీనివాసరావు, డీఆర్డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ మచ్చ గీత, అదనపు డీఆర్ఓ రవికుమార్, ఎంపీడీవో మల్హోత్ర, ఎంపీఓ సంపత్, వికలాంగుల సంక్షేమ శాఖ సీసీ పద్మ, ఫిజియోథెరపిస్ట్ రాజేందర్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేష్, సింగిల్ విండో చైర్మన్ మోరపల్లి రమణారెడ్డి, పార్టీ నాయకులు, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## కరీంనగర్ బీజేపీ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడిగా బత్తుల లక్ష్మీనారాయణ నియామకం





**కరీంనగర్ జిల్లా జూలై 25 (పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ బీజేపీ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడిగా బత్తుల లక్ష్మీనారాయణ నియమితులయ్యారు. ఈ మేరకు బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు క్రాంతి కిరణ్ నియామక ఉత్తర్వులు జారీ చేశారు. బత్తుల లక్ష్మీనారాయణ గతంలో బీజేపీ కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా, చొప్పదండి మండలం గుమ్లాపూర్ ఎంపీటీసీగా సేవలందించారు. ఈ సందర్భంగా బత్తుల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. జిల్లాలో బిజెపి, ఎస్సీ మోర్చా బలోపేతానికి తనవంతు పూర్తి కృషి చేస్తానని తెలిపారు. కరీంనగర్ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడిగా తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు క్రాంతి కిరణ్, అలాగే తన నియామకానికి సహకరించిన రాష్ట్ర, జిల్లా నాయకులందరికీ ఆయన పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.

# మేయర్ సుడిగాలి పర్యటన...

**ఇంటిగ్రేటెడ్ మార్కెట్లు, ఐసీడీఎస్ భవనం నిర్మాణ పనులపై క్షేత్రస్థాయి సమీక్ష**

**నిర్ణీత గడువులోపు నాణ్యతతో పనులు పూర్తి చేయాలి మేయర్ కొలగాని శ్రీనివాస్**



**కరీంనగర్ జిల్లా జూలై 25 (పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ నగర ప్రజలకు అత్యాధునిక మౌలిక వసతులు అందించాలనే లక్ష్యంతో కరీంనగర్ నగర మేయర్ కొలగాని శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ తో కలిసి శనివారం నగరంలోని పలు అభివృద్ధి పనులను ఆకస్మికంగా పరిశీలించారు. నిర్మాణంలో ఉన్న ఇంటిగ్రేటెడ్ వెజ్ & నాన్-వెజ్ మార్కెట్లు, ఐసీడీఎస్ భవనం, పార్కింగ్ మరియు షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో తనిఖీ చేసి అధికారులకు పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. ముందుగా పద్మనగర్ ఇంటిగ్రేటెడ్ వెజ్ & నాన్-వెజ్ మార్కెట్ ను సందర్శించిన మేయర్, ఇప్పటికే ప్రజలకు అందుబాటులోకి వచ్చిన ఈ మార్కెట్ నిర్వహణను మరింత మెరుగుపరచాలని అధికారులకు సూచించారు. పారిశుధ్యం, వినియోగదారుల సౌకర్యాలు, వ్యాపారుల అవసరాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. అనంతరం కాశ్మీర్‌గడ్డ ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణ పనులను పరిశీలించిన మేయర్, మిగిలిన పనులను వేగవంతం చేసి రాబోయే 30 రోజుల్లో ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. తదుపరి కలెక్టర్ క్యాంప్ కార్యాలయం ఎదురుగా నిర్మాణంలో ఉన్న ఇంటిగ్రేటెడ్ మార్కెట్ పనులను సమీక్షించిన మేయర్, నిర్మాణాన్ని అత్యున్నత ప్రమాణాలతో పూర్తి చేసి మూడు నెలల్లో ప్రారంభానికి సిద్ధం చేయాలని స్పష్టం చేశారు. అనంతరం నిర్మాణంలో ఉన్న ఐసీడీఎస్ భవనం, పార్కింగ్ మరియు షాపింగ్ కాంప్లెక్స్ పనులను మేయర్, కమిషనర్ క్షుణ్ణంగా పరిశీలించారు. భవన నిర్మాణ నాణ్యత, పార్కింగ్ సౌకర్యాలు, షాపింగ్ కాంప్లెక్స్ రూపకల్పన, విద్యుత్, తాగునీరు, డ్రైనేజీ, పారిశుధ్యం, భద్రతా ప్రమాణాలు, ప్రజలకు అవసరమైన మౌలిక వసతులపై సమగ్ర సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని అన్ని ఆధునిక సౌకర్యాలతో భవనాన్ని పూర్తి చేయాలని, షాపింగ్ కాంప్లెక్స్‌లో వ్యాపారులకు మెరుగైన వసతులు, సందర్శకులకు విశాలమైన పార్కింగ్, సులభ రాకపోకలకు అనువైన ఏర్పాట్లు ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. **అధికారులకు మేయర్, కమిషనర్ కీలక ఆదేశాలు** నిర్మాణ పనులను నిర్ణీత గడువులోపు పూర్తి చేయాలి. నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదు. ప్రతిరోజూ క్షేత్రస్థాయిలో అధికారులు పర్యవేక్షణ నిర్వహించాలి. భవనాలు దీర్ఘకాలం ఉపయోగపడేలా ప్రమాణాలకు అనుగుణంగా నిర్మించాలి. పారిశుధ్యం, పార్కింగ్, ప్రజా సౌకర్యాలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలి. అవసరమైన చోట అదనపు సిబ్బంది, యంత్రాలతో పనులను వేగవంతం చేయాలి. ఈ సందర్భంగా మేయర్ కొలగాని శ్రీనివాస్ మాట్లాడుతూ, నగరంలో చేపడుతున్న ప్రతి అభివృద్ధి పనిని నాణ్యతతో, నిర్ణీత గడువులో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడమే తమ లక్ష్యమని తెలిపారు. ఆధునిక మార్కెట్లు, సమగ్ర పార్కింగ్ సదుపాయాలు, షాపింగ్ కాంప్లెక్స్‌లు నగరాభివృద్ధికి కొత్త దిశను చూపుతాయని పేర్కొన్నారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించే మౌలిక వసతుల కల్పనలో నగర పాలక సంస్థ ఎల్లప్పుడూ ముందుంటుందని ఆయన స్పష్టం చేశారు. ఈ పర్యటనలో మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ , డిప్యూటీ మేయర్ వై సునీల్ రావు, మున్సిపల్ ఇంజినీరింగ్ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యుత్ ఘాతంతో ఆవు మృతి.. రైతుకు తీవ్ర నష్టం



**మల్లంపల్లి మండల ప్రతినిధి జూలై 25 (పీసిడబ్ల్యూ న్యూస్):** మల్లంపల్లి గ్రామ శివారులో విద్యుత్ ఘాతానికి గురై ఓ ఆవు మృతి చెందిన ఘటన శుక్రవారం చోటుచేసుకుంది. మల్లంపల్లి గ్రామానికి చెందిన గుండబోయిన రవికి చెందిన ఆవు పశుగ్రాసం కోసం వెళ్లి తిరిగి రాకపోవడంతో యజమాని పలుచోట్ల వెతికాడు. చివరకు ఎస్ఆర్ఎస్‌పీ కాలువ సమీపంలోని ట్రాన్స్‌ఫార్మర్ వద్ద విద్యుత్ ఘాతానికి గురై మృతి చెందిన ఆవును స్థానికులు గుర్తించి రవికి సమాచారం అందించారు. ఈ ఘటనతో రైతు గుండబోయిన రవి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్ శాఖ అధికారులు ఘటనపై విచారణ చేపట్టి, బాధిత రైతుకు తగిన నష్టపరిహారం అందించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

# పట్టు పరిశ్రమ విస్తీర్ణాన్ని పెంచాలి



**- నాణ్యమైన పట్టు ఉత్పత్తికి చర్యలు చేపట్టాలి**

**- నా పట్టు - నా అభిమానం కార్యక్రమంలో భాగంగా జిల్లా స్థాయి సంప్రదింపుల సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్**

**ఖమ్మం ప్రతినిధి, జూలై 25 (పిసిడబ్ల్యూ న్యూస్) :** జిల్లాలో పట్టు పరిశ్రమ విస్తీర్ణాన్ని పెంచడానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ తెలిపారు. శనివారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన "నా పట్టు నా అభిమానం 2.0" జిల్లా స్థాయి భాగస్వామ్యుల సంప్రదింపుల సమావేశంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. కేంద్ర వస్త్ర మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని కేంద్ర పట్టు బోర్డు బెంగళూరు మరియు తెలంగాణ రాష్ట్ర పట్టు పరిశ్రమ శాఖ సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. జిల్లా కలెక్టర్ పట్టుపరిశ్రమ రైతులతో ఎన్ని ఎకరాలు చేస్తున్నది, ఎంత కాలం చేస్తున్నది, ఖర్చు, నీటి వినియోగం, రాబడి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ఖమ్మం జిల్లాలో ప్రస్తుతం 150 ఎకరాల్లో పట్టుపరిశ్రమ ఉందని, ఈ విస్తీర్ణాన్ని 1000 ఎకరాలకు పెంచే లక్ష్యంగా పనిచేయాలన్నారు. అధికారులు సమర్థవంతంగా పనిచేసి, రైతులకు పట్టుపరిశ్రమ పై అవగాహన కల్పించి, జిల్లాకు క్లస్టర్ హోదా సాధించాలన్నారు. కేంద్ర పట్టు బోర్డు అభివృద్ధి చేసిన ఆధునిక సాంకేతికతలను ప్రతి రైతు తప్పనిసరిగా ఆచరణలోకి తీసుకువచ్చి ఆత్మనిర్భరత సాధించాలని సూచించారు. తెలంగాణలో పట్టుపరిశ్రమ అభివృద్ధిలో ఖమ్మం జిల్లా అగ్రగామిగా నిలవాలని ఆయన ఆకాంక్షించారు. పట్టుపరిశ్రమ కు నీటి వినియోగం చాలా తక్కువని, రిస్క్ కూడా తక్కువని, రాబడి ఎక్కువగా ఉంటుందని కలెక్టర్ అన్నారు. అనుభవజ్ఞులైన రైతులు ఇతర రైతులకు అవగాహన కల్పించి, చైతన్యం తేవాలన్నారు. సబ్సిడీ పెంపు విషయమై ప్రభుత్వానికి ఫీడ్ బ్యాక్ సమర్పిస్తామని, ప్రస్తుతానికి సబ్సిడీ తో పాటు లబ్ధిదారులు కొంత భాగస్వామ్యం చేసుకోవాలని అన్నారు. ఒక్కో రైతు విడివిడిగా కాకుండా ఎక్కువ మంది రైతులు కలిసి చేస్తే మార్కెటింగ్ లాభం కలుగుతుందని కలెక్టర్ తెలిపారు. కేంద్ర పట్టు బోర్డు, బెంగళూరు సీనియర్ సైంటిస్ట్ డా. జి. సుబ్రహ్మణ్యం కార్యక్రమం ఉద్దేశాలను వివరించారు. పట్టు రైతుల ఆదాయాన్ని పెంచేందుకు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని క్షేత్రస్థాయిలో విస్తృతంగా అందించి, ఉత్పాదకత, నాణ్యతను మెరుగుపరచడమే ఈ కార్యక్రమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. పట్టు పరిశ్రమ శాఖ సంయుక్త సంచాలకులు అనసూయ జిల్లాలో పట్టు పరిశ్రమ అభివృద్ధికి శాఖ చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు. సమావేశంలో జిల్లా లో పట్టు పరిశ్రమ అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై చర్చించారు. జిల్లాలో నిర్వహించిన బేస్‌లైన్ సర్వే వివరాలను సమీక్షించి, రైతులకు సాంకేతిక పరిజ్ఞానం బదిలీ, నాణ్యమైన పట్టు ఉత్పత్తి, ప్రభుత్వ పథకాల సమర్థ అమలు, సంస్థల మధ్య సమన్వయాన్ని మరింత బలోపేతం చేయాలని నిర్ణయించారు. ఈ సమావేశంలో కేంద్ర పట్టు బోర్డు, ములుగు కేంద్రం శాస్త్రవేత్తలు డాక్టర్ తిరుపమ్ రెడ్డి, డాక్టర్ గుండి రాఘవేందర్, హార్టికల్చర్ అధికారిణి అనిత శ్రీ, అధికారులు, రైతు ప్రతినిధులు, ఇతర భాగస్వామ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల పోరాటం ఫలించింది.. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా: మొర్రిరాజు యాదవ్




**మల్లంపల్లి మండల ప్రతినిధి జూలై 25 (పిసిడబ్ల్యూ న్యూస్):** నిజాయితీతో, ఐక్యంగా పోరాడితే ఏదైనా సాధించవచ్చని బీఆర్ఎస్ మల్లంపల్లి మండల యూత్ అధ్యక్షుడు మొర్రిరాజు యాదవ్ అన్నారు. నీట్ పరీక్ష పేపర్ లీకేజీ వ్యవహారంపై విద్యార్థులు చేసిన నిరంతర పోరాటం, నిరసనలు, ఎదుర్కొన్న నిర్బంధాలు చివరకు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చాయని ఆయన పేర్కొన్నారు. విద్యార్థుల ఉద్యమం ఫలితంగానే కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. భవిష్యత్తులో ఇలాంటి పేపర్ లీకేజీలు పునరావృతం కాకుండా కేంద్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. నీట్ పేపర్ లీక్ కారణంగా తీవ్ర మనోవేదనకు గురై ప్రాణాలు కోల్పోయిన విద్యార్థుల కుటుంబాలకు తగిన నష్టపరిహారం అందించి న్యాయం చేయాలని కోరారు. విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడకుండా, తమ హక్కుల కోసం చట్టబద్ధంగా పోరాడి సాధించుకోవాలని మొర్రిరాజు యాదవ్ పిలుపునిచ్చారు.

# గురుపౌర్ణమి మహోత్సవాలకు దివ్య శోభ

● భక్తితో కళకళలాడుతున్న శ్రీ కృష్ణసాయి ఆశ్రమం ● సద్గురువుల కరుణాకటాక్షం కోసం భక్తుల ఆరాధన... ● పూజలు, హోమాలు, భజనలతో ఆధ్యాత్మిక పరవశం ● ఏకాదశ సాయి దీక్షలతో పవిత్ర వాతావరణం ● గురుపౌర్ణమి సందర్భంగా విశేష అభిషేకాలు, హారతులు, మహాప్రసాదం ● సాయినాథుని ఆశీస్సులకోసం పరితపిస్తున్న భక్తజనం





**ఖమ్మం ప్రతినిధి, జూలై 25 (పీసీడబ్ల్యూ న్యూస్) :** సద్గురువును స్మరించే ప్రతి హృదయంలో భక్తి జ్యోతిని వెలిగించే పవిత్ర పర్వదినమైన గురుపౌర్ణమి సందర్భంగా శనివారం ఖమ్మంలోని శ్రీ కృష్ణసాయి ఆశ్రమం దివ్య కాంతులతో, వేదమంత్రాల నినాదాలతో, సాయి నామస్మరణతో ఆధ్యాత్మిక వైభవాన్ని సంతరించుకుంది. ఆశ్రమమంతా భక్తి పరిమళాలతో నిండిపోగా, సాయినాథుని కరుణాకటాక్షం కోసం భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజల్లో పాల్గొంటూ ఆధ్యాత్మిక ఆనందాన్ని అనుభవిస్తున్నారు. జూలై 19 నుంచి 29 వరకు నిర్వహిస్తున్న 26వ గురుపౌర్ణమి మహోత్సవాల సందర్భంగా శ్రీ షిర్డీ సాయి ఏకాదశ దీక్షలు, విశేష పూజలు, అభిషేకాలు, హోమాలు, భజనలు, సత్సంగాలు, హారతులు నిరంతరం కొనసాగుతున్నాయి. ప్రతి రోజూ ప్రత్యేక కార్యక్రమాలతో ఆశ్రమం భక్తి ప్రవాహంగా మారి, సాయినామ సంకీర్తనలతో మారుమోగుతోంది. ఉత్సవాల్లో భాగంగా బాబావారికి పంచామృతాలు, సుగంధ ద్రవ్యాలు, పవిత్ర తీర్థాలతో విశేష అభిషేకాలు నిర్వహిస్తున్నారు. అద్భుత పుష్పాలంకరణలతో సాయినాథుని దివ్య స్వరూపం భక్తులను విశేషంగా ఆకట్టుకుంటోంది. లక్ష్మీ గణపతి హోమం, రుద్ర హోమం, చండీ హోమం వంటి వైదిక క్రతువులు వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య అత్యంత వైభవంగా నిర్వహించబడుతున్నాయి. భజనలు, సత్సంగాలు, మంగళహారతులతో ఆశ్రమ ప్రాంగణం భక్తి, శాంతి, ఆధ్యాత్మికతకు నిలయంగా మారింది. ఈ నెల జూలై 29న గురుపౌర్ణమి మహోత్సవం సందర్భంగా తెల్లవారుజాము నుంచే శ్రీ కృష్ణసాయి, శ్రీ షిర్డీ సాయినాథులకు విశేష అభిషేకాలు, అద్భుత అలంకరణలు నిర్వహించనున్నారు. 108 దివ్యద్రవ్యాలతో మహాభిషేకం, ప్రత్యేక అర్చనలు, మహామంగళహారతులు, సాయి భజనలు, గురుపూజలు నిర్వహించి, అనంతరం భక్తులకు మహాప్రసాదాన్ని అందజేయనున్నారు. జూలై 30న శ్రీ షిర్డీసాయి సత్యవ్రతంతో మహోత్సవాలు కొనసాగనున్నాయి. ఈ సందర్భంగా ఆశ్రమ నిర్వాహకులు మాట్లాడుతూ.. గురుపౌర్ణమి రోజున సద్గురువును భక్తిశ్రద్ధలతో ఆరాధిస్తే జ్ఞానం, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం, మనశ్శాంతి, కుటుంబ సౌఖ్యం సిద్ధిస్తాయని తెలిపారు. శ్రీ కృష్ణసాయి, శ్రీ షిర్డీ సాయినాథుల దివ్య ఆశీస్సులు ప్రతి భక్తుని జీవితాన్ని ఆనందమయం చేయాలని ఆకాంక్షించారు.

"గురువు అనుగ్రహమే జీవితానికి దివ్య మార్గదర్శకం... సాయినాథుని కరుణాకటాక్షమే భక్తుని జీవితానికి శాశ్వత శాంతి, సుఖసంతోషాలకు మూలాధారం" అనే సందేశంతో గురుపౌర్ణమి మహోత్సవాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీ కృష్ణసాయి, శ్రీ షిర్డీ సాయినాథుల అనుగ్రహాన్ని పొందాలని ఆశ్రమ నిర్వాహకులు ఆహ్వానించారు. లగడపాటి రామారావు, సిద్ధంశెట్టి నాగమణి, చౌడవరపు మధు, సిద్ధంశెట్టి శ్రీకాంత్, గందే మోహన్‌రావు, నరహరి రమేష్ కుమార్, పుల్లఖండం రామారావు, కందిపండు సూర్య, సంజయ్, నరసింహారావు, సుబ్రహ్మణ్య శాస్త్రి పాల్గొన్నారు.

# తలసేమియా చిన్నారుల విజయోత్సవ 'విమానయాత్ర'

- నింగిని తాకిన చిన్నారుల ఆశల రెక్కలు..!
- తలసేమియా విజేతలకు సంకల్పం గొప్ప ప్రేమ కానుక...
- 'పది'లో విజయం సాధించిన చిన్నారులకు జీవితాంతం గుర్తుండిపోయే 'విమానయాత్ర'
- ఆశలకు రెక్కలు తొడిగిన "సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ"





**ఖమ్మం ప్రతినిధి, జూలై 25 (పీసీడబ్ల్యూ న్యూస్) :** వారి బాల్యం ఆసుపత్రుల మధ్యే గడిచింది... ప్రతి నెల రక్తమార్పిడి వారి జీవితంలో భాగమైంది... అయినా ఏనాడూ ఆశను కోల్పోలేదు. అనారోగ్యాన్ని జయిస్తూ చదువులో ప్రతిభ చాటిన ఆ తలసేమియా చిన్నారుల కలలకు సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ రెక్కలు తొడిగింది. "మీ కలలకు కూడా విలువ ఉంది... మీరు కూడా ఎత్తులకు ఎగరగలరు" అనే సందేశాన్ని హృదయానికి హత్తుకునేలా అందిస్తూ, తొలిసారి విమానంలో విహరించే అరుదైన అవకాశాన్ని కల్పించింది. 202425, 202526 విద్యా సంవత్సరాల్లో పదో తరగతి ఉత్తీర్ణులైన పది మంది తలసేమియా చిన్నారులకు శనివారం హైదరాబాద్ నుంచి విశాఖపట్నం వరకు విమాన ప్రయాణాన్ని విజయోత్సవ కానుకగా అందించింది. విమానం రన్‌వేపై నుంచి నింగిలోకి ఎగిరిన ఆ క్షణంలో చిన్నారుల కళ్లలో మెరిసిన ఆశ, ఆనందం, ఆత్మవిశ్వాసం అక్కడున్న ప్రతి ఒక్కరి హృదయాలను కదిలించింది. ఎన్నో కష్టాలను అధిగమించిన వారికి ఆ ప్రయాణం కేవలం విహారం కాదు... జీవితాన్ని కొత్త కోణంలో చూసే విశ్వాసయాత్రగా నిలిచింది. విశాఖపట్నం చేరుకున్న అనంతరం చిన్నారులు కైలాసగిరి, రుషికొండ బీచ్, ఆర్కే బీచ్ అందాలను ఆస్వాదించారు. ఎయిర్‌క్రాఫ్ట్ మ్యూజియం, సబ్‌మెరిన్ మ్యూజియంలను సందర్శిస్తూ విజ్ఞానాన్ని, వినోదాన్ని ఒకేసారి ఆస్వాదించారు. చిరునవ్వులతో నిండిన వారి ముఖాలు ఆ రోజు విజయానికి ప్రతీకగా నిలిచాయి. **ప్రేమతో హక్కున చేర్చుకుందాం.. ఆశయాలకు అండగా నిలుద్దాం!** తలసేమియా చిన్నారుల ఆరోగ్యాన్ని కాపాడటంతో పాటు, వారి ఆశయాలకు ఊపిరిపోసేందుకు సంస్థ నిరంతరం తపిస్తుందని 'సంకల్ప' సంస్థ ఫౌండర్ ప్రొద్దుటూరి అనిత స్పష్టం చేశారు. బాధితులను భారంలా కాకుండా, బాధ్యతగా స్వీకరించి కొండంత అండగా నిలవడమే తమ ప్రధాన లక్ష్యమని అన్నారు. ఈ ఆదర్శవంతమైన చొరవ సమాజంలోని ఇతరులకు మార్గదర్శకంగా నిలుస్తోందన్నారు. బాధ్యతాయుతమైన మనసులతో మరింతమంది ముందుకు వచ్చి, ఇలాంటి పోరాటపటిమ ఉన్న చిన్నారులను హక్కున చేర్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. భవిష్యత్తులోనూ ఇలాంటి ప్రోత్సాహకాలు అందిస్తూ, వారి ఉన్నత చదువుల కలలకు రెక్కలు తొడగడం మనందరి ప్రాథమిక కర్తవ్యం అని తెలిపారు. **సమాజం చేయూతనిస్తే... మరెన్నో కలలు నెరవేరుతాయి** ఈ కార్యక్రమం కేవలం ఒక విహారయాత్ర కాదు... తలసేమియా చిన్నారులు కూడా సమాజంలో సమాన అవకాశాలకు అర్హులనే బలమైన సందేశం అన్నారు. వారిని జాలితో కాదు, ఆప్యాయతతో ఆదరించి, వారి ప్రతిభను గుర్తించి, చదువులో, జీవితంలో ముందుకు నడిపిస్తే వారు కూడా గొప్ప విజయాలను సాధించగలరని సంకల్ప సంస్థ మరోసారి నిరూపించింది. ప్రతి స్వచ్ఛంద సంస్థ, ప్రతి దాత, ప్రతి సేవాభావం కలిగిన వ్యక్తి కనీసం ఒక్క తలసేమియా చిన్నారి విద్యకు, వైద్యానికి, ఆశయాలకు అండగా నిలిస్తే వారి జీవితాల్లో వెలుగులు నింపవచ్చు. ఇలాంటి మానవీయ కార్యక్రమాలు మరెన్నో సంస్థలకు ఆదర్శంగా మారి, సమాజంలో సేవాస్ఫూర్తిని మరింత విస్తరించాలని పలువురు అభిప్రాయపడుతున్నారు. "ఒక విమాన ప్రయాణం వారికి కేవలం ఆకాశాన్ని మాత్రమే చూపించలేదు... జీవితంలో ఎత్తుకు ఎదగాలనే ఆత్మవిశ్వాసాన్ని కూడా ఇచ్చింది." ఈ కార్యక్రమంలో సంస్థ బాధ్యులు ప్రొద్దుటూరి రవిచందర్, ఉదయ్ భాస్కర్, పావని తదితరులు పాల్గొని చిన్నారులను అభినందించి, వారిభవిష్యత్తు విజయాలతో నిండిపోవాలని ఆకాంక్షించారు.



# ప్రభుత్వ ఆసుపత్రుల్లో సత్వర వైద్య సేవలు అందించాలి

- ఆసుపత్రుల్లో అవసరమైన మందుల నిల్వలు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలి
- ల్యాబ్ పరీక్షల నివేదికలు త్వరితగతిన అందించి రోగులకు సమయానికి చికిత్స అందించాలి
- రఘునాథపాలెం మండలం మంచుకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్



**ఖమ్మం ప్రతినిధి, జూలై 25 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో ప్రజలకు నాణ్యమైన, సకాలంలో వైద్య సేవలు అందించేందుకు అధికారులు, వైద్యులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజల్లో విశ్వాసం మరింత పెరిగేలా సేవల నాణ్యతను మెరుగుపరచాలని కలెక్టర్ సూచించారు. శనివారం రఘునాథపాలెం మండలంలోని మంచుకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలు, వైద్యులు, సిబ్బంది హాజరు, మందుల నిల్వలు, ల్యాబ్ సేవలు, మెడికల్ వార్డులు, రోగుల నమోదుతో పాటు ఆసుపత్రి పరిసరాల పరిశుభ్రతను క్షుణ్ణంగా పరిశీలించారు. క్యాజువాలిటీ విభాగంలో చికిత్స పొందుతున్న రోగులతో కలెక్టర్ నేరుగా మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవలపై వివరాలు తెలుసుకున్నారు. రోగులకు మందులు, పరీక్షలు, చికిత్సలు సకాలంలో అందుతున్నాయా అని కలెక్టర్ ఆరా తీశారు. ఆసుపత్రిలోని ఔషధ నిల్వల గదిని పరిశీలించిన కలెక్టర్, అత్యవసర మందులతో పాటు సాధారణంగా వినియోగించే అన్ని రకాల మందులు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండేలా పటిష్టమైన నిల్వల నిర్వహణ చేపట్టాలని సూచించారు. మందుల కొరత కారణంగా ఒక్క రోగి కూడా ఇబ్బంది పడకుండా ముందస్తు ప్రణాళికతో స్టాక్ ఉంచుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ల్యాబ్ పరీక్షలు, డయాగ్నస్టిక్ హబ్ సేవలను సమర్థవంతంగా వినియోగించి రోగులకు అవసరమైన పరీక్షల ఫలితాలను వీలైనంత త్వరగా అందించాలని ఆదేశించారు. పరీక్షల నివేదికలు ఆలస్యమైతే చికిత్స కూడా ఆలస్యమవుతుందని, అందువల్ల సమయపాలనకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. రోగులకు అవసరమైన అన్ని రకాల వైద్య సేవలు ఒకే చోట అందేలా చర్యలు తీసుకోవాలని, వైద్యులు, సిబ్బంది విధి నిర్వహణలో నిర్లక్ష్యానికి తావివ్వకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కలెక్టర్ అన్నారు. ఆసుపత్రిలో పరిశుభ్రమైన వాతావరణం, తాగునీరు, పారిశుద్ధ్య సదుపాయాలు, రోగులు కూర్చునే ఏర్పాట్లు, మౌళిక సదుపాయాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రులు ప్రజలకు నమ్మకమైన ఆరోగ్య సేవల కేంద్రాలుగా మారాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రజలు ప్రైవేటు ఆసుపత్రులపై ఆధారపడాల్సిన అవసరం లేకుండా ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే నాణ్యమైన వైద్య సేవలు అందించే దిశగా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ప్రతి ప్రత్యేక వైద్య విభాగానికి సంబంధించిన సేవలు, వైద్యుల అందుబాటు రోజులు, పరీక్షల వివరాలు, చికిత్స విధానాలు, మందుల నిల్వల సమాచారం ఆసుపత్రి ఆవరణలో స్పష్టంగా ప్రదర్శించాలని ఆదేశించారు. ఈ తనిఖీలో జిల్లా కలెక్టర్ వెంట రఘునాథపాలెం తహసీల్దారు శ్వేత, ఎంపీడీవో అశోక్ సంబంధిత అధికారులు, వైద్య సిబ్బంది ఉన్నారు.

# ముగ్గు వెంకటాపురంలో రెండు హ్యాండ్‌బోర్లు ఏర్పాటు

**కల్లూరు, జులై 25 (పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రజా సేవే లక్ష్యంగా ముందుకు సాగుతున్న కల్లూరు మండలం ముగ్గు వెంకటాపురం గ్రామం లో మాజీ ఎంపీటీసీ కొండపల్లి శ్రీనివాసరావు (వాసు) జన్మదినాన్ని పురస్కరించుకుని గ్రామ ప్రజలకు ఉపయోగపడే విధంగా ఆయన సొంత నిధులతో రెండు హ్యాండ్‌బోర్లను ఏర్పాటు చేయించారు. గ్రామంలోని ముత్యాలమ్మ తల్లి ఆలయం వద్ద ఒకటి, మెయిన్ రోడ్డులోని శ్రీ రామాలయం వద్ద మరొకటి ఏర్పాటు చేసి గ్రామానికి తాగునీటి సౌకర్యాన్ని కల్పించారు. ఈ సందర్భంగా గ్రామస్థులు మాట్లాడుతూ, ప్రజల అవసరాలను గుర్తించి సేవా కార్యక్రమాలను చేపట్టడం కొండపల్లి శ్రీనివాసరావు ప్రత్యేకత అని కొనియాడారు. జన్మదిన వేడుకలను ఆర్భాటంగా కాకుండా ప్రజలకు శాశ్వత ప్రయోజనం కలిగే కార్యక్రమాలతో నిర్వహించడం అభినందనీయమన్నారు. గ్రామాభివృద్ధి, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ఆయన నిరంతరం సేవలందిస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముగ్గు వెంకటాపురం సర్పంచ్ బేబీ స్వరాజ్యలక్ష్మి, సీనియర్ నాయకులు కొండపల్లి రాధాకృష్ణ, గ్రామ పెద్దలు, కొండపల్లి శ్రీనివాసరావు అభిమానులు, యువకులు, గ్రామస్థులు అధిక సంఖ్యలో పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మరిన్ని సేవా కార్యక్రమాలతో ప్రజలకు అండగా నిలవాలని ఆకాంక్షించారు.



# శ్రీనివాసుడి కల్యాణంతో మార్మోగిన షిర్డిసాయి మందిరం

**• 1,500 మంది భక్తుల మధ్య వైభవంగా కల్యాణ మహోత్సవం**





**ఖమ్మం ప్రతినిధి, జూలై 25 (పీసీడబ్ల్యూ న్యూస్) :** గాంధీచౌక్‌లోని వరప్రదాత షిర్డిసాయి మందిరంలో 16వ గురుపౌర్ణమి వేడుకల్లో భాగంగా శనివారం ఐదో రోజు భక్తులు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ సాయినాథునికి తేనె, నెయ్యితో అభిషేకం చేసి తులసి దళాలతో అర్చన చేశారు. తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీ అలివేలుమంగ, పద్మావతి సమేత శ్రీనివాసుని కల్యాణ మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జ్ఞాన సరస్వతి పుట్టపర్తి చాగంటి శ్రీ వెంపల అన్నాజి సాయిరాం (పుట్టపర్తి) ఆధ్యాత్మిక ప్రవచనాలు చేశారు. స్వామివారి కల్యాణాన్ని సంప్రదాయబద్ధంగా నిర్వహించగా భక్తులు భక్తిపారవశ్యంతో తిలకించారు. సుమారు 1,500 మంది భక్తులు హాజరై శ్రీ అలివేలుమంగ, పద్మావతి సమేత శ్రీనివాసుని కల్యాణ వైభవాన్ని వీక్షించారు. ఈ కార్యక్రమంలో వేములపల్లి వెంకటేశ్వరరావు దంపతులు, అర్వపల్లి నిరంజన్ దంపతులు, పొట్టి ప్రసాద్ దంపతులు, కురవేళ్ల జగన్ దంపతులు, కొల్లిపర రాము దంపతులు, గుండా ప్రణీత్ దంపతులు, వేల్పూరి సత్యనారాయణ దంపతులు, కాకరపర్తి సూర్యనారాయణ, డాక్టర్ వేములపల్లి నరేష్ దంపతులు, వేములపల్లి శ్రీనివాసరావు దంపతులు, గన్నవరపు నాగేశ్వరరావు దంపతులు, భువనగిరి ఉమేష్, శ్రీలమ్ హనుమంతరావు, నోముల శ్రీనివాస్, నూనె శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్టు 15లోగా సమీకృత రైతు మార్కెట్ నిర్మాణం పూర్తి చేయాలి: మేయర్, కమిషనర్ ఆదేశం







**కరీంనగర్, జూలై 25(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ నగరంలోని నిర్మాణంలో ఉన్న సమీకృత రైతు మార్కెట్‌ను 61వ డివిజన్ ఏఐఎంఐఎం కార్పొరేటర్ మహమ్మద్ అతీఫ్ (అతీనా) ఆహ్వానం మేరకు కరీంనగర్ మేయర్ కోలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ వై. సునీల్ రావు, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ శనివారం సందర్శించి క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా నిర్మాణ పనుల పురోగతిని అధికారులు స్వయంగా సమీక్షించారు. పెండింగ్‌లో ఉన్న పనులను వేగవంతం చేసి, ఆగస్టు 15వ తేదీలోగా సమీకృత రైతు మార్కెట్ నిర్మాణాన్ని పూర్తిచేసి రైతులకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత సూపర్‌వైజర్లు, అధికారులను ఆదేశించారు. ఈ పర్యటన సందర్భంగా 61వ డివిజన్ కార్పొరేటర్ మహమ్మద్ అతీఫ్ (అతీనా) మేయర్, డిప్యూటీ మేయర్, కమిషనర్‌లకు ఘన స్వాగతం పలికి శాలువాలతో సత్కరించారు. రైతులకు ఉపయోగపడే ఈ ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేయాలని ఆయన అధికారులను కోరారు. ఈ తనిఖీతో సమీకృత రైతు మార్కెట్ నిర్మాణ పనులు వేగవంతమవుతాయని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# మునూరు కాపు సంఘం ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం..

**ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం నుండి "డాక్టరేట్"పొందిన శ్రీమతి గండు సంధ్యమణింద్ర..**

**డాక్టరేట్ పొందిన సంధ్యామణింద్ర ను ఘనంగా సన్మానించిన మునూరు కాపు సంఘం షాద్ నగర్ తాలూకా..**

**షాద్ నగర్, జూలై 25(పిసిడబ్ల్యూ న్యూస్):** షాద్ నగర్ మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం నుండి గౌరవ "డాక్టరేట్" పొందిన మున్నూరు కాపు కుల సోదరుని శ్రీమతి గండు సంధ్యమణింద్ర ను ఘనంగా సన్మానించిన, మున్నూరు కాపు షాద్ నగర్ తాలూకా అధ్యక్షుడు ఆధ్వర్యంలో సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షుడు మేడిగా పెంటయ్య మాట్లాడుతూ కుల సోదరులు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతూ ముందుకు సాగాలని ప్రధానంగా విద్య అన్నింటికీ ప్రమాణికంగా మారిన తరుణంలో ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ విద్యారంగంలో ముందుకు సాగేలా ప్రోత్సహించాలని తెలియజేశారు. షాద్ నగర్ పట్టణవాసి గండు. విజయనారాయణ రిటైర్డ్ (జిహెచ్ఎం) గారి కోడలు గండు సంధ్య మణింద్ర ప్రస్థానం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలోనీ చౌదరిగుడ గ్రామానికి చెందిన మల్చలం శంకర్‌అరుణ దంపతుల కుమార్తైనే "సంధ్యా మణింద్ర"తన విద్యాప్రస్థానం అంతా శంషాబాద్ లోనే పూర్తి చేసుకుని2015లో అగ్రికల్చర్ బీఎస్సీలో సీటు సాధించి, 2019లో ఎమ్మెస్సీ అగ్రికల్చర్ అగ్రికల్చర్ ఎంటమాలజీ (కీటక శాస్త్ర)లో అచంచలమైన పట్టుదలతో యూనివర్సిటీ ఆఫ్ అగ్ అగ్రికల్చర్ సైన్సెస్ "రాయచూర్"లో డాక్టరేట్ పొందింది. మంచిరేవుల సాయికృష్ణ,గండు నారాయణ,మార్కెట్ కమిటీ డైరెక్టర్ కరుణాకర్,ఇస్నాతీ శ్రీనివాస్,మల్చల మురళి,పడకంటి శ్రీశైలం,మంచిరేవుల అశోక్,సుప్ప దివాకర్,మల్చలం రమేష్, మేడిగ దామోదర్,జి.మనింద్ర కుల సోదరులు పాల్గొన్నారు.

# మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా ప్రజాస్వామ్య విజయం: ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి

**- విద్యార్థి శక్తి ముందు నిరంకుశత్వం లొంగాల్సిందేనని ఉద్ఘాటన**

**- లక్షలాది మంది భవిష్యత్తుతో ఆడుకున్న కేంద్రానికి చెంపపెట్టు**

**ఖమ్మం ప్రతినిధి, జూలై 25 (పీసీడబ్ల్యూ న్యూస్) :** కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయడం ప్రజాస్వామ్యానికి దక్కిన గొప్ప విజయమని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి స్పష్టం చేశారు. విద్యార్థి శక్తి ముందు నిరంకుశత్వం తప్పకుండా లొంగాల్సిందేనని ఆయన తేల్చిచెప్పారు. లక్షలాది మంది విద్యార్థుల జీవితాలు, భవిష్యత్తుతో ఆడుకున్న కార్పొరేట్–కాషాయ సర్కారుకు ఈ పరిణామం ఒక బలమైన చెంపపెట్టు అని ఆయన విమర్శించారు. ఈ సువర్ణాక్షర విజయం దేశవ్యాప్తంగా ఉన్న పోరాట శ్రేణుల్లో నూతనోత్సాహాన్ని నింపిందని పేర్కొంటూ శనివారం సాయంత్రం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. **రాహుల్ గాంధీ డిమాండ్‌ను పెడచెవిన పెట్టారు.** గత పార్లమెంట్




సమావేశాల్లోనే నీట్ పేపర్ లీకేజీపై సమగ్ర చర్చ జరగాలని లోక్‌సభ ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ గట్టిగా డిమాండ్ చేసినప్పటికీ, కేంద్ర ప్రభుత్వం మాత్రం ఎలాంటి తప్పు జరగనట్లుగా అహంభావంతో వ్యవహరించిందని ఎంపీ రఘురాం రెడ్డి మండిపడ్డారు. దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థులు ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద తీవ్ర ఆందోళనలు చేపట్టినా, రాహుల్ గాంధీ స్వయంగా ప్రధానమంత్రి నివాసం ముందు ధర్నా నిర్వహించినా... కేంద్ర ప్రభుత్వం విద్యార్థులు, ప్రతిపక్షాలు, ప్రజల డిమాండ్లను ఏమాత్రం పట్టించుకోలేదని విమర్శించారు. ఎట్టకేలకు విద్యార్థులు, రాహుల్ గాంధీ సంయుక్త పోరాటాల ఫలితంగానే కేంద్ర ప్రభుత్వం, నరేంద్ర మోదీ తొలిసారిగా దిగివచ్చి రాజీనామాను స్వీకరించాల్సి వచ్చిందని ఆయన గుర్తుచేశారు. **కేవలం రాజీనామాతో సరిపోదు.. సమగ్ర చర్చ జరగాలి** కేవలం కేంద్ర మంత్రి రాజీనామాతో ఈ సమస్యకు పూర్తి పరిష్కారం లభించదని, దీనిపై పార్లమెంట్‌లో లోతుగా చర్చ జరగాలని ఎంపీ డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇలాంటి పేపర్ లీకేజీ ఘటనలు పునరావృతం కాకుండా కేంద్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని, జాతీయ స్థాయి పోటీ పరీక్షలన్నింటినీ అత్యంత పారదర్శకంగా నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ఇకనైనా అహంభావాన్ని వీడి ప్రతిపక్ష పార్టీలకు, ప్రజల ఆకాంక్షలకు సముచిత ప్రాధాన్యత ఇవ్వాలని రఘురాం రెడ్డి హితవు పలికారు.

# విద్యార్థుల ఉద్యమంతో దిగొచ్చిన కేంద్ర ప్రభుత్వం..

**కేంద్ర విద్యా శాఖ మంత్రి పదవికి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా..**

**కరీంనగర్ జిల్లా జూలై 25 (పిసిడబ్ల్యూ న్యూస్):** కేంద్ర విద్యాశాఖ మంత్రి తన పదవికి రాజీనామా చేసినప్పటికిని ఆమోదం పొందే వరకు, విద్యార్థుల పెండింగ్ డిమాండ్ల సాధన కోసం ఉద్యమాన్ని కొనసాగిస్తామని, అమరులైన విద్యార్థులను కేంద్ర ప్రభుత్వం ఆదుకోవాలని, వారి ఆత్మకు శాంతి చేకూరాలని కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్ ఆధ్వర్యంలో నగరంలోని రాజీవ్ చౌక్ నుండి కార్ఖానా గడ్డలోని గాంధీ విగ్రహం వరకు కొవ్వొత్తులతో శాంతి ర్యాలీ చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో కరీంనగర్ నియోజకవర్గ ఇన్చార్జ్ వెలిచాలా రాజేంద్రరావు, సూడా మాజీ చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఉట్కూరు నరేందర్ రెడ్డి, ఏఎంసీ చైర్మన్ ఆకుల నరసయ్యలతో పాటు పలువురు నాయకులు క్యాండిల్స్ తో ర్యాలీ చేయడం జరిగింది. వైద్యుల అంజన్ కుమార్ మాట్లాడుతూ... విద్యార్థుల ఉద్యమానికి దిగివచ్చిన కేంద్ర ప్రభుత్వం ప్రజాస్వామ్య విలువలు, విద్యార్థుల ప్రజాస్వామ్య ఉద్యమాలకు దిగివచ్చిన ప్రభుత్వం, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయడంతో, విద్యార్థుల ఉద్యమాలకు సపోర్టుగా ఉన్న కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఉద్యమాన్ని సవాలుగా తీసుకొని నేడు దేశవ్యాప్తంగా కాంగ్రెస్ మరియు ప్రతిపక్షాలు బిజెపి ప్రభుత్వంపై తిరగబడుతున్న




సందర్భంలో మోడీ ప్రభుత్వం దిగివచ్చి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయడంతో నైతికంగా విద్యార్థుల ఉద్యమం గెలిచిందని, దేశవ్యాప్తంగా జరుగుతున్న ఉద్యమాలకు మద్దతుగా ఏఐసీసీ, పిసిసి ఇచ్చిన పిలుపుమేరకు రాజీవ్ గాంధీ చౌక్ నుండి మహాత్మా గాంధీ చౌక్ వరకు శాంతియుతంగా క్యాండిల్ ర్యాలీ చేయడం జరిగిందన్నారు. ఈ నిరసన ర్యాలీ కార్యక్రమంలో నాయకులు మల్లికార్జున రాజేందర్, గడ్డం విలాస్ రెడ్డి, మడుపు మోహన్, కర్ర సత్య ప్రసన్న రెడ్డి, కర్ర రాజశేఖర్, పర్వత మల్లేశం, కాంతాల జగన్ రెడ్డి, నునావత్ భాస్కర్ నాయక్, సిహెచ్ బుచ్చిరెడ్డి, సరిల్ల ప్రసాద్, వరాల నర్సింగ్గం, కల్ల పెల్లి బాలరాజు, గుండాటి శ్రీనివాస్ రెడ్డి,వంగల విద్యాసాగర్, గడప అజయ్, ముస్తాక్, విక్రం, మూల రవీందర్ రెడ్డి, జల్లోజు శ్రీనివాస్, అబ్దుల్ రెహమాన్, కుంభాల రాజు కుమార్, ఇమ్రాన్, వసీం, కిమ్ పహాద్, ఇమ్రాన్ ఘనీ, అబ్దుల్ బారి, చింతల కిషన్, చర్ల పద్మ, శ్రీరాముల రమేష్, మాదాసు శ్రీనివాస్, రాచర్ల పద్మ, బషీరుద్దీన్, జ్యోతి రెడ్డి, ఎస్ఏ మోసిన్, మా లోతు మహాలక్ష్మి, షహన్షా, మాసూమ్ ఖాన్, అజ్మత్, కుర్ర పోచయ్య, హస్తపురం తిరుమల, కంకణాల అనిల్ కుమార్ గుప్తా, మేకల నరసయ్య, మిరాజ్ దాన్, హర్షద్, ముల్కల కవిత, పోరండ రమేష్, సత్తినేని శ్రీకాంత్, నాగుల సతీష్, తోట అంజయ్య, వీర దేవేందర్, కలీముద్దీన్, ఆది శ్రీనివాస్, కోట శంకర్, ఖదీర్, సుంకరి గణపతి, సామ్రాట్, సుకూర్, కోడూరు రవీందర్ గౌడ్, కిరణ్ రెడ్డి, మామిడి సత్యనారాయణ రెడ్డి, షబానా మహమ్మద్ అనీఫ్, ఎర్ర శ్రీనివాస్, మాజీ అలీ ఖాన్, సరోజ, మూల జయపాల్, ఇర్ఫాన్, పూదరి రాహుల్, పాషా, శిల్ప, కర్రె పావని, స్వప్న శ్రీ, అలువాల కోటి తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్‌లో కాంగ్రెస్ ముస్లిం మైనారిటీ నాయకులకు నామినేటెడ్ పదవులు ఇవ్వాలని డిమాండ్..




**కరీంనగర్, జూలై 25(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షుడు అబ్దుల్ రహేమాన్ శనివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత 35 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ కోసం అంకితభావంతో పనిచేస్తున్న ముస్లిం మైనారిటీ నాయకులకు ఇప్పటి వరకు నామినేటెడ్ పదవులు దక్కకపోవడం తీవ్ర నిరాశకు గురిచేస్తోందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి మూడు సంవత్సరాలు పూర్తవుతున్నప్పటికీ, ముస్లిం మైనారిటీలకు తగిన ప్రాధాన్యం కల్పించలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గంలో సుమారు 70 వేల ముస్లిం ఓటర్లు ఉన్నప్పటికీ, నామినేటెడ్ పదవుల విషయంలో మైనారిటీలకు అన్యాయం జరుగుతోందని ఆరోపించారు. రాహుల్ గాంధీ స్ఫూర్తితో పార్టీని కన్నతల్లిలా భావించి కష్టకాలంలో కూడా కాంగ్రెస్‌ను వీడకుండా పనిచేశామని, ఇతర పార్టీల నుంచి పలుమార్లు ఆహ్వానాలు వచ్చినప్పటికీ కాంగ్రెస్‌ను వీడలేదన్నారు. తమ శరీరంలో కాంగ్రెస్ రక్తం ప్రవహిస్తోందని, పార్టీ కోసం అనేక ఉద్యమాలు చేసి పోలీసు కేసులు ఎదుర్కొన్నామని, ఇప్పటికీ కోర్టుల చుట్టూ తిరుగుతున్నామని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, తెలంగాణ ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్, మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు, లక్ష్మణ్ కుమార్, డీసీసీ అధ్యక్షుడు మేడిపల్లి సత్యం, మానకొండూర్ ఎమ్మెల్యే, ఎస్సీ సెల్ చైర్మన్ కవ్వంపల్లి సత్యనారాయణ తదితర నాయకులు తమ సేవలను గుర్తించి నామినేటెడ్ పదవుల్లో అవకాశం కల్పించాలని కోరారు. సుడా చైర్మన్, లైబ్రరీ చైర్మన్, మార్కెట్ కమిటీ చైర్మన్ లేదా రాష్ట్ర స్థాయి కార్పొరేషన్ చైర్మన్ వంటి పదవుల్లో పార్టీ కోసం 15 నుంచి 40 సంవత్సరాలుగా సేవలందిస్తున్న సీనియర్ నాయకులకు ప్రాధాన్యం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం పదవుల్లో ఉన్న వారిని పునర్నియామకం చేయకుండా కొత్త వారికి, ముఖ్యంగా పార్టీ కోసం దీర్ఘకాలంగా పనిచేసిన సీనియర్లకు అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. జిల్లా కాంగ్రెస్ చైర్మన్ మహమ్మద్ తాజొద్దీన్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి రహేమత్ హుస్సేన్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు నేహాల్ అహ్మద్, ఎం.డి. చాంద్, లాయక్, అబ్దుల్ రహేమాన్, ఎం.డి. కలీమొద్దీన్, కమరొద్దీన్, ఇమ్రాన్, అమీర్, సలీం తదితరుల సేవలను గుర్తించి న్యాయం చేయాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో ఎం.డి. చాంద్, ఎం.డి. కలీమొద్దీన్, అమీర్, ఎం.డి. సలీం, బషీర్, అబ్దుల్ బారి, సయ్యద్, కరీం, జమీలొద్దీన్, అజీమ్, ముజాహిద్, ఆరిఫ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# టీమిండియా వరుస ఓటములపై బీసీసీఐ సమీక్ష..



టీమిండియా వరుస ఓటములపై సమీక్ష నిర్వహించేందుకు భారత క్రికెట్ నియంత్రణ మండలి(బీసీసీఐ) సిద్ధమైనట్లు తెలుస్తోంది. హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్‌తో పాటు కెప్టెన్ శ్రేయస్ అయ్యర్‌లతో అత్యవసర సమావేశం నిర్వహించి వరుస పరాజయాలకు వివరణ కోరాలనే యోచనలో బీసీసీఐ ఉన్నట్లు సమాచారం. భారత జట్టు పేలవ ప్రదర్శనపై బీసీసీఐ అధికారులు తీవ్ర అసంతృప్తిలో ఉన్నట్లు తెలుస్తోంది.జింబాబ్వేతో జరుగుతున్న టీ20 సిరీస్ ముగిసిన వెంటనే ముంబైలోని బీసీసీఐ ప్రధాన కార్యాలయంలో ఈ ఉన్నత స్థాయి సమావేశం జరగనుంది. ఐర్లాండ్, ఇంగ్లండ్ పర్యటనల్లో భారత్ 6 టీ20లు, రెండు వన్డేల్లో ఓటమిపాలైంది. ఈ ఓటముల వెనుక గల కారణాలను బీసీసీఐ ఆరా తీయనుంది. ఈ సమావేశానికి టీమిండియా టీ20 కెప్టెన్ శ్రేయస్ అయ్యర్‌తో పాటు హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్, వన్డే కెప్టెన్ శుభ్‌మన్ గిల్, తాత్కలిక కోచ్ వీవీఎస్ లక్ష్మణ్, సెలెక్టర్లు, బీసీసీఐ అధికారులు హాజరు కానున్నారు. 2027 వన్డే ప్రపంచకప్‌ను దృష్టిలో ఉంచుకొని.. విదేశాల్లో భారత జట్టు ప్రదర్శన మెరుగయ్యేందుకు చేపట్టాల్సిన మార్పులు, ఆటగాళ్ల ఎంపిక, వ్యూహాలపై వివరంగా చర్చించనున్నారు. ఈ సమావేశంలో తక్షణ నిర్ణయాలేవి తీసుకోనప్పటికీ గంభీర్, శ్రేయ్యర్ ఇద్దరికీ ఒక వార్నింగ్ ఇచ్చే అవకాశం ఉంది. గంభీర్‌కు 2027 వరకు ఒప్పందం ఉన్నందున అతని పదవికి వచ్చే ముప్పు ఏం లేనప్పటికీ, వన్డే, టీ20 క్రికెట్‌లో జట్టు ఘోర ప్రదర్శన ఒత్తిడిని పెంచుతోంది. టెస్ట్‌ల్లో భారత ప్రదర్శన మరీ నాసిరకంగా తయారైంది. పరిస్థితులు ఇలానే కొనసాగితే 2027 వన్డే ప్రపంచకప్‌లో కూడా భారత్ పేలవ ప్రదర్శన కనబర్చే అవకాశం ఉందనే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. దాంతోనే గంభీర్‌తో అత్యవసర సమావేశానికి బీసీసీఐ సిద్ధమైనట్లు తెలుస్తోంది. కొత్త టీ20 కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ వైఖరిపై కూడా ప్రశ్నలు తలెత్తే అవకాశం ఉంది. కాకపోతే అతనికి మరికొన్ని సిరీస్‌ల వరకు అవకాశం ఇవ్వవచ్చు. 2026 ఆసియా గేమ్స్‌లో భారత్ గోల్డ్ మెడల్ సాధిస్తే అతనిపై ఉన్న ఒత్తిడి తగ్గనుంది.

# శ్రీలంకతో రెండు టెస్ట్‌ల సిరీస్

## ● రిషభ్ పంత్ రీఎంట్రీ అవకాశం!



జింబాబ్వే పర్యటన అనంతరం భారత జట్టు శ్రీలంక పర్యటనకు వెళ్లనుంది. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ 2027లో భాగంగా శ్రీలంకతో రెండు టెస్ట్‌ల సిరీస్ ఆడనుంది. ఆగస్ట్ 15 నుంచి ఈ సిరీస్ ప్రారంభం కానుంది. గతేడాది నవంబర్‌లో సొంతగడ్డపై సౌతాఫ్రికాతో జరిగిన రెండు టెస్ట్‌ల సిరీస్‌లో టీమిండియా 0-2తో క్లీన్ స్వీప్ అయ్యింది. గౌతమ్ గంభీర్ హెడ్ కోచ్‌గా బాధ్యతలు చేపట్టిన తర్వాత టెస్ట్‌ల్లో టీమిండియా పేలవ ప్రదర్శన కనబరుస్తోంది.ప్రస్తుతం డబ్ల్యూటీసీ పాయింట్స్ టేబుల్‌లో ఐదో స్థానంలో ఉన్న టీమిండియా ఫైనల్ చేరాలంటే తమ తదుపరి 9 టెస్ట్‌ల్లో ఏడు గెలవాలి. శ్రీలంకతో రెండు, న్యూజిలాండ్‌తో రెండు, ఆస్ట్రేలియాతో సొంతగడ్డపై టీమిండియా ఐదు టెస్ట్‌లు ఆడాల్సి ఉంది.శ్రీలంకపై విజయం సాధిస్తేనే టీమిండియా డబ్ల్యూటీసీ ఫైనల్ అవకాశాలు సజీవంగా ఉండనున్నాయి. శ్రీలంకతో టెస్ట్ సిరీస్‌కు ఇంకా జట్టును ప్రకటించలేదు. ఐపీఎల్ 2026 సీజన్ అనంతరం అఫ్గానిస్థాన్‌తో టీమిండియా ఏకైక టెస్ట్ మ్యాచ్ ఆడింది. కానీ ఇది డబ్ల్యూటీసీలో భాగం కాదు. ఈ మ్యాచ్‌కు దూరంగా ఉన్న జస్‌ప్రీత్ బుమ్రా, రవీంద్ర జడేజా శ్రీలంక పర్యటనతో రీఎంట్రీ ఇవ్వనున్నారు. దాంతో గుర్నూర్ బ్రార్, హర్ష్ దూబేలు ఉద్వాసనకు గురవ్వనున్నారు. నితీష్ కుమార్ రెడ్డి, వాషింగ్టన్ సుందర్ గాయాలతో ఇబ్బంది పడుతుండటం సెలెక్టర్లకు తలనొప్పిగా మారింది. సరైన టీమ్ కాంబినేషన్‌కు ఈ ఇద్దరూ కీలకం. ఒకవేళ నితీష్ రెడ్డి ఈ సిరీస్‌కు దూరమైతే టీమిండియా స్పెషలిస్ట్ బ్యాటర్‌ను తీసుకునే అవకాశం ఉంది. రుతురాజ్ గైక్వాడ్, సర్ఫరాజ్ ఖాన్‌లో ఒకరికి అవకాశం దక్కుతుంది. సుందర్ దూరమైతే హర్ష్ దూబేకు చోటు దక్కుతుంది. జడేజా, మానవ్ సుతార్‌తో పాటు హర్ష్ దూబే స్పిన్ బాధ్యతలు పంచుకుంటారు. ఆఫ్ స్పిన్నర్ కావాలనుకుంటే 33 ఏళ్ల సరాన్ష్ జైన్‌కు అవకాశం దక్కుతుంది. ఇటీవల శ్రీలంక-ఏతో జరిగిన టెస్ట్ సిరీస్‌లో భారత్-ఏ తరఫున సరాన్ష్ జైన్ ఆడాడు. మధ్యప్రదేశ్‌కు చెందిన సరాన్ష్ జైన్‌కు ఇప్పటి వరకు టీమిండియా పిలుపు దక్కలేదు.నెంబర్ 3 బ్యాటర్‌గా సాయి సుదర్శన్ తన స్థానాన్ని నిలబెట్టుకోనుండుగా.. దేవదత్ పడిక్కల్ అతనికి బ్యాకప్‌గా అవకాశం అందుకోనున్నాడు. మహమ్మద్ సిరాజ్ రీఎంట్రీ ఇవ్వనుండగా.. ప్రసిధ్ కృష్ణను జట్టులో కొనసాగించనున్నారు. ఈ ఇద్దరూ బుమ్రాతో కలిసి పేస్ బాధ్యతలు పంచుకోనున్నారు. యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్‌లు ఓపెనర్లుగా ఎంపికవ్వనుండగా.. రిషభ్ పంత్ తిరిగి రానున్నాడు. ధ్రువ్ జురెల్‌ను అతనికి బ్యాకప్ వికెట్ కీపర్‌గా ఎంపిక చేయనున్నారు. ఈ జట్టును అధికారికంగా భారత సెలెక్షన్ కమిటీ మరో 24 గంటల్లోపు ఎప్పుడైనా ప్రకటించే అవకాశం ఉంది.



# జింబాబ్వే గడ్డపై టీమిండియా జోరు

- భారత్ చేతిలో జింబాబ్వేను చిత్తు
- 90 పరుగుల తేడాతో ఘన విజయం
- 2-0తో టీ20 సిరీస్ భారత్ కైవసం
- ఇషాన్, తిలక్ విధ్వంసకర ఇన్నిగ్స్

జింబాబ్వేతో జరిగిన రెండో టీ20 మ్యాచ్‌లో భారత్ 90 పరుగుల తేడాతో ఘనవిజయం సాధించింది. 3 మ్యాచ్‌ల సిరీస్‌ను 2-0తో కైవసం చేసుకుంది. 220 పరుగుల లక్ష్యంతో ఛేదనకు దిగిన జింబాబ్వే 17.5 ఓవర్లలో 129 పరుగులకే ఆలౌటైంది. బ్రియాన్ బెన్నెట్ 32, మారుమని 24, ర్యాన్ బర్ల్ 20, బ్రాడ్ ఎవాన్స్ 19 రన్స్ చేశారు. భారత బౌలర్లలో అభిషేక్ శర్మ 3, ప్రిన్స్ యాదవ్, యశ్ ఠాకూర్ చెరో 2 వికెట్లు తీశారు. రవి బిష్ణోయ్, శివమ్ దూబె, తిలక్ వర్మ తలో వికెట్ తీశారు. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన భారత్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్లకు 220 పరుగుల భారీ స్కోర్ చేసింది. ఇషాన్ కిషన్(44 బంతుల్లో 9 ఫోర్లు, 2 సిక్స్‌లతో 81), తిలక్ వర్మ(29 బంతుల్లో 5 ఫోర్లు, 3 సిక్స్‌లతో 60 నాటౌట్) విధ్వంసకర హాఫ్ సెంచరీలతో చెలరేగారు. వైభవ్ సూర్యవంశీ(9 బంతుల్లో 3 ఫోర్లు, సిక్స్‌తో 20) మెరుపులు మెరిపించగా.. శ్రేయస్ అయ్యర్(20 బంతుల్లో 4 ఫోర్లతో 25) పర్వాలేదనిపించాడు.

జింబాబ్వే బౌలర్లలో బ్లెస్సింగ్ ముజర్బానీ, రిచర్డ్ నగర్వ, బ్రాడ్ ఇవాన్స్, న్యూమాన్ న్యామురి, బ్రియాన్ బెన్నెట్ తలో వికెట్ తీసారు. అనంతరం జింబాబ్వే 17.5 ఓవర్లలో 129 పరుగులకు కుప్పకూలింది. బ్రియాన్ బెన్నెట్(19 బంతుల్లో 3 ఫోర్లు, 3 సిక్స్‌లతో 32), ర్యాన్ బర్ల్(18 బంతుల్లో 2 ఫోర్లతో 20), మరుమని(19 బంతుల్లో ఫోర్, సిక్స్‌తో 24) టాప్ స్కోరర్లుగా నిలిచారు. భారత బౌలర్లలో అభిషేక్ శర్మ(3/17) మూడు వికెట్లు తీయగా.. యశ్ ఠాకూర్(2/30), ప్రిన్స్ యాదవ్(2/10) రెండేసి వికెట్లు పడగొట్టారు. రవి బిష్ణోయ్, శివమ్ దూబే, తిలక్ వర్మ తలో వికెట్ తీసారు.

ముందుగా బౌలింగ్‌లో తేలిపోయిన జింబాబ్వే ఆ తర్వాత బ్యాటింగ్‌లోనూ చేతులెత్తేసింది. భారత అరంగేట్ర పేసర్ యశ్ ఠాకూర్, ప్రిన్స్ యాదవ్ నిప్పులు చెరగడంతో కనీస పోటీ ఇవ్వలేక పోయింది. చివరకు భారత పార్ట్ టైమ్ బౌలర్లు తిలక్ వర్మ, అభిషేక్ శర్మలను ఆడలేక వికెట్లు పారేసుకుంది. భారీ స్కోర్‌ను ఛేదించాలనే ఒత్తిడో ఏమో కానీ.. జింబాబ్వే బ్యాటర్లు ఎవరూ క్రీజులో నిలదొక్కుకునే ప్రయత్నం చేయలేదు. కెప్టెన్‌గా శ్రేయస్ అయ్యర్‌కు ఇదే తొలి విజయం కావడం గమనార్హం. ఇరు జట్ల మధ్య ఆఖరి టీ20 ఆదివారం హరారే వేదికగా జరగనుంది.




# కోల్‌కతాకు బ్రెజిల్ ఫుట్‌బాల్ టీమ్..



ఇండియన్ ఫుట్‌బాల్ లవర్స్ కి బిగ్ సర్ ప్రైజ్ లభించబోతోంది. ఫైవ్-టైమ్ ఫిఫా వరల్డ్ కప్ ఛాంపియన్ బ్రెజిల్ ఫుట్‌బాల్ టీమ్ ఇండియాలో ఇంటర్నేషనల్ ఫ్రెండ్లీ మ్యాచ్ ఆడేలా బ్రెజిలియన్ ఫుట్‌బాల్ కాన్ఫెడరేషన్ అడ్వాన్స్ టాక్స్ జరుపుతోంది. తాజా రిపోర్ట్ ప్రకారం, 2026 ఫిఫా వరల్డ్ కప్ టైమ్‌లో కోల్‌కతా ఫ్యాన్స్ ప్రదర్శించిన మైండ్ బ్లోయింగ్ లవ్ చూసి బ్రెజిల్ ఆఫీషియల్స్ షాక్ అయ్యారు. ఈ మ్యాజిక్ కు ఫిదా వాళ్లు అక్టోబర్ మంత్ బిగినింగ్ లో ఉండే ఫిఫా "సూపర్ ఇంటర్నేషనల్ విండో" లో కోల్‌కతా వేదికగా ఫ్రెండ్లీ మ్యాచ్ ఆడించడానికి ప్లాన్ చేస్తున్నారు. ప్రెజెంట్ ఆపోనెంట్ టీమ్ ను ఫైనలైజ్ చేయాల్సి ఉంది. బ్రెజిల్ ఆల్రెడీ ఆస్ట్రేలియాలో సెప్టెంబర్ 25న టౌన్స్‌విల్లె, సెప్టెంబర్ 29న బ్రిస్బేన్ వేదికలుగా ఆస్ట్రేలియా టీమ్‌తో రెండు మ్యాచులు ఆడటానికి కన్ఫర్మ్ చేసుకుంది. ఈ ఆస్ట్రేలియా టూర్ తర్వాత థర్డ్ లెగ్ లో భాగంగా బ్రెజిల్ కోల్‌కతా కు రానుంది. బంగ్లాదేశ్, సింగపూర్, ఖతార్ లాంటి కంట్రీస్ కూడా బ్రెజిల్ మ్యాచ్ హోస్ట్ చేయడానికి ట్రై చేసినప్పటికీ, ఇండియన్ ఆర్గనైజర్లతో జరిపిన డిస్కషన్స్ పాజిటివ్ గా ముందుకు సాగాయి. న్యూ సూపర్ ఫిఫా విండో ఫార్మాట్ లో పొడిగించిన 16 రోజుల పీరియడ్ లో నేషనల్ టీమ్స్ ఫోర్ మ్యాచులు ఆడుకునే ఛాన్స్ ఉంది. ఒకవేళ ఈ మ్యాచ్ కన్ఫర్మ్ అయితే కోల్‌కతా ఫుట్‌బాల్ హిస్టరీలో మరో గోల్డెన్ పేజీ యాడ్ అవ్వనుంది. 1977 సెప్టెంబర్ లో బ్రెజిల్ ఫుట్‌బాల్ లెజెండ్ పీలే, న్యూయార్క్ కాస్మోస్ టీమ్ తరఫున వచ్చి ఈడెన్ గార్డెన్స్ లో మోహన్ బగాన్ తో మ్యాచ్ ఆడి సంచలనం సృష్టించాడు. ఆ చారిత్రాత్మక మూమెంట్ తర్వాత మళ్లీ బ్రెజిల్ నేషనల్ టీమ్ ఇండియన్ సాయిల్ పై అడుగుపెట్టడం బిగ్గెస్ట్ ఈవెంట్ గా మారనుంది. ఇండియా ఫుట్‌బాల్ క్యాపిటల్ గా పాపులర్ అయిన కోల్‌కతాలో వరల్డ్ కప్ టైమ్ లో విపరీతమైన బ్రెజిల్ క్రేజ్ కనిపించింది. నార్త్ కోల్‌కతా వీధుల్లో నేమార్, వినిసియస్ జూనియర్ పెద్ద కటౌట్లు, వాల్ పెయింటింగ్స్ తో సిటీ అంతా బ్రెజిల్ యెల్లో, గ్రీన్ కలర్లలో మారిపోయింది. ఈ లవ్ కి ఫిదా అయ్యే బ్రెజిల్ టీమ్ కోల్‌కతా రావడానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని తెలుస్తోంది.

# కామన్వెల్త్ గేమ్స్‌పై సైనా నెహ్వాల్ అసంతృప్తి

కామన్వెల్త్ గేమ్స్ నుంచి బ్యాడ్మింటన్ క్రీడను తొలగించడంపై భారత బ్యాడ్మింటన్ దిగ్గజం, లండన్ ఒలింపిక్స్ కాంస్య పతక విజేత సైనా నెహ్వాల్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. అదే సమయంలో పి.వి. సింధు మళ్లీ పాత ఫామ్‌ను అందుకోవడంపై హర్షం వ్యక్తం చేస్తూనే, భారత బ్యాడ్మింటన్ భవిష్యత్తు కోసం మరింత మంది యువ ఆటగాళ్లు వెలుగులోకి రావాల్సిన అవసరం ఉందని నొక్కి చెప్పారు. 'న్యూస్18 రైజింగ్ భారత్ ఇండియా సమ్మిట్ (సౌత్ ఎడిషన్)' వేదికగా సైనా నెహ్వాల్ ఈ వ్యాఖ్యలు చేశారు. కామన్వెల్త్ క్రీడల నుంచి ప్రధాన ఆటలను తీసివేయడంపై సైనా మాట్లాడుతూ: "బ్యాడ్మింటన్, హాకీ, షూటింగ్ వంటి క్రీడల్లో కామన్వెల్త్ గేమ్స్‌లో మనం ఎన్నో స్వర్ణ పతకాలు సాధించాం. ఈసారి ఆ క్రీడలు అక్కడ లేకపోవడం చాలా ఆశ్చర్యంగా ఉంది. 2006 నుండి 2022 వరకు జరిగిన ప్రతి కామన్వెల్త్ క్రీడల్లోనూ మేము పాల్గొన్నాం. ప్రస్తుతం ఆయా ఆటల ప్లేయర్లు ఎలా భావిస్తున్నారో ఊహించుకుంటే బాధగా ఉంది. 2030లో భారత్ మళ్లీ కామన్వెల్త్ గేమ్స్‌కు ఆతిథ్యం ఇవ్వబోతోంది. అప్పుడు ఈ ఈవెంట్లు మళ్లీ వస్తాయని నమ్ముతున్నాను. కానీ, అంతటి పెద్ద క్రీడలను ఇప్పుడు ఎలా తొలగిస్తారో నాకు అర్థం కావడం లేదు. ఇది తీవ్రంగా నిరాశపరిచే అంశం." అని వ్యాఖ్యానించారు. ఈ నిర్ణయం వల్ల



యువ అథ్లెట్లు మానసికంగా కుంగిపోకూడదని సైనా సూచించారు. "ఆటగాళ్లు ఎప్పుడూ ఆగిపోరు. వారు నిరంతరం శ్రమిస్తూ, రాబోయే టోర్నమెంట్లపై దృష్టి పెట్టాలి. అయితే, యువ క్రీడాకారులకు ఇది చాలా కష్టమైన సమయం. ఒక పెద్ద అంతర్జాతీయ టోర్నమెంట్ చేతిజారిపోయిందని వారు భావిస్తారు. ఉదాహరణకు ఉన్నతికి ఈసారి అవకాశం వచ్చి ఉండేది. అంతర్జాతీయ అనుభవాన్ని గడించడానికి ఇదొక మంచి టోర్నమెంట్, కానీ ఆమె ఆ అవకాశాన్ని కోల్పోతోంది. రాబోయే ఆసియా గేమ్స్‌లో ఆమె ఎలా రాణిస్తుందో చూడాలి." అని పేర్కొన్నారు. ఇటీవల జపాన్‌లో అద్భుత ప్రదర్శనతో తిరిగి పాత ఫామ్‌ను అందుకున్న రెండుసార్లు ఒలింపిక్ పతక విజేత పీవీ సింధుపై సైనా ప్రశంసలు కురిపించారు. "గత వారం సింధు ఆడిన తీరు అద్భుతం! చాలా కాలం తర్వాత ఆమె ఎటాకింగ్ గేమ్, కోర్టులో వేగవంతమైన మూవ్‌మెంట్స్‌ను చూశాను. దిగ్గజ క్రీడాకారులను ఎప్పటికీ తక్కువ అంచనా వేయలేం. వారికి ఎంతో అనుభవం ఉంటుంది, తమ భావోద్వేగాలను ఎలా నియంత్రించుకోవాలో బాగా తెలుసు. 2019, 2020 నాటి ప్రదర్శనను మళ్లీ పునరావృతం చేస్తున్నందుకు ఉపశమనం కంటే కూడా ఆమె ఎంతో సంతోషంగా ఉండి ఉంటుంది.

# వివాదంలో విక్రమ్ తనయుడు..


## ధ్రువ్‌పై నిర్మాతల మండలిలో ఫిర్యాదు!



ప్రముఖ కోలీవుడ్ నటుడు చియాన్ విక్రమ్ కుమారుడు, యువ హీరో ధ్రువ్ విక్రమ్ ఓ వివాదంలో చిక్కుకున్నారు. వృత్తిపరమైన నిబద్ధతను ఉల్లంఘించారంటూ నీలాద్రి ప్రొడక్షన్స్, పెన్ స్టూడియోస్ సంస్థలు ఆయనపై తమిళ ఫిలిం ఛాంబర్‌లో అధికారికంగా ఫిర్యాదు చేశాయి. ఒప్పందం ప్రకారం తమ సినిమాను పూర్తి చేయకుండా మరో ప్రాజెక్టును ప్రారంభించి తమను ఆర్థికంగా నష్టపోయేలా చేస్తున్నారని నిర్మాతలు ఆరోపించారు.వివరాల్లోకి వెళితే.. ధ్రువ్ విక్రమ్ తన నాలుగో చిత్రంగా (చణఎ4) రమేశ్ వర్మ దర్శకత్వంలో నటించేందుకు అంగీకరించారు. ఈ సినిమా కోసం నిర్మాతల నుంచి ఆయన రూ. 1 కోటి అడ్వాన్స్ కూడా తీసుకున్నారని తెలుస్తోంది. ఇప్పటికే ప్రీ-ప్రొడక్షన్ పనులు కూడా మొదలయ్యాయి. ఒప్పందం ప్రకారం ఈ సినిమా పూర్తయి విడుదలైన తర్వాతే ధ్రువ్ మరో సినిమా చేయాల్సి ఉంది. అయితే, ఈ ఒప్పందాన్ని పక్కనపెట్టి ధ్రువ్ విక్రమ్, ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌లో కరణ్ దర్శకత్వంలో తన ఐదో చిత్రాన్ని ఇటీవలే ప్రారంభించారు.దీనివల్ల తమ ప్రాజెక్ట్ ఆలస్యమై, పెట్టిన పెట్టుబడిపై వడ్డీ భారం పెరిగి తీవ్రంగా నష్టపోతామని నిర్మాతలు తమ ఫిర్యాదులో పేర్కొన్నారు. తమతో సంప్రదించకుండానే ధ్రువ్ మరో ప్రాజెక్టుకు ప్రాధాన్యత ఇవ్వడం వల్లే ఈ పరిస్థితి తలెత్తిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.ధ్రువ్ విక్రమ్ కెరీర్‌లో ఇలా ప్రాజెక్టులు మధ్యలో ఆగిపోవడం లేదా వివాదాస్పదం కావడం ఇదే మొదటిసారి కాదు. గతంలో ఏఆర్ మురుగదాస్, మణిరత్నం వంటి దిగ్గజ దర్శకులతో ప్రకటించిన సినిమాలు కూడా వివిధ కారణాల వల్ల కార్యరూపం దాల్చలేదు. నటుడిగా మంచి ప్రతిభ ఉన్నప్పటికీ, ఇలా తరచూ ప్రాజెక్టుల విషయంలో వివాదాలు రావడం ఆయన కెరీర్ స్థిరత్వంపై ప్రభావం చూపుతోందని విమర్శకులు అభిప్రాయపడుతున్నారు.ప్రస్తుతం ఈ వివాదాన్ని పరిష్కరించేందుకు తమిళ ఫిలిం ఛాంబర్ ఇరువర్గాల మధ్య మధ్యవర్తిత్వం వహించనుంది. ఇప్పటికే మైత్రీ మూవీస్‌తో భారీ బడ్జెట్ సినిమా మొదలుకావడంతో ఈ సమస్యను త్వరగా పరిష్కరించుకోవాల్సిన ఒత్తిడి ధ్రువ్‌పై పెరుగుతోంది. కోలీవుడ్, టాలీవుడ్‌లో తన విశ్వసనీయతను నిలబెట్టుకోవాలంటే పెండింగ్ కమిట్‌మెంట్లను పూర్తి చేయడం ఆయనకు అత్యవసరమని ట్రేడ్ విశ్లేషకులు భావిస్తున్నారు.

# ఆదర్శ కుటుంబం లో నారా రోహిత్..

## ఆసక్తి రేపుతున్న ఫస్ట్ లుక్ పోస్టర్




విక్టరీ వెంకటేశ్ కథానాయకుడిగా, ప్రముఖ దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'ఆదర్శ కుటుంబం' చిత్రంపై ఒక ఆసక్తికరమైన అప్‌డేట్ వచ్చింది. భారీ అంచనాల మధ్య రూపుదిద్దుకుంటున్న ఈ చిత్రంలో డైనమిక్ యాక్టర్ నారా రోహిత్ కీలక పాత్రలో నటిస్తున్నట్లు చిత్ర నిర్మాణ సంస్థ హారిక అండ్ హాసిని క్రియేషన్స్ అధికారికంగా ప్రకటించింది. నారా రోహిత్ పుట్టినరోజు సందర్భంగా ఈ విషయాన్ని వెల్లడిస్తూ, ఆయనకు సంబంధించిన ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేసింది.హారిక అండ్ హాసిని క్రియేషన్స్ తమ అధికారిక 'ఎక్స్' ఖాతాలో.. "డైనమిక్ నారా రోహిత్ గారికి పుట్టినరోజు శుభాకాంక్షలు. చాూఖ47 ప్రాజెక్టులోకి మీకు స్వాగతం పలుకుతున్నందుకు సంతోషంగా ఉంది. ఈ ప్రయాణం కోసం ఎదురుచూస్తున్నాం" అని పోస్ట్ చేసింది. విడుదల చేసిన పోస్టర్‌లో నారా రోహిత్ ఇంటెన్స్ లుక్‌లో కనిపిస్తున్నారు. ఈ పోస్టర్‌ను బట్టి చూస్తే, ఆయన ఈ చిత్రంలో ఒక పోలీస్ అధికారి పాత్రను పోషిస్తున్నట్లు తెలుస్తోంది.ఈ చిత్రానికి 'ఆదర్శ కుటుంబం హౌస్ నెం: 47 - చాూఖ 47' అనే వినూత్నమైన టైటిల్‌ను గత ఏడాది డిసెంబర్‌లో ఖరారు చేశారు. అప్పట్లో విడుదల చేసిన టైటిల్ పోస్టర్‌లో వెంకటేశ్ రోడ్డు మధ్యలో చిరునవ్వుతో నిలబడి ఉన్న లుక్ ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఈ సినిమాపై మొదటి నుంచీ భారీ అంచనాలు నెలకొన్నాయి. వెంకటేశ్ ఇటీవలే 'సంక్రాంతికి వస్తున్నాం' చిత్రంతో బ్లాక్‌బస్టర్ విజయాన్ని అందుకోగా ఇప్పుడు తన ఫేవరెట్ దర్శకుల్లో ఒకరైన త్రివిక్రమ్‌తో జత కట్టడం ప్రాధాన్యతను సంతరించుకుంది.నిజానికి త్రివిక్రమ్ దర్శకత్వంలో వెంకటేశ్ హీరోగా నటిస్తున్న పూర్తిస్థాయి చిత్రం ఇదే మొదటిది. గతంలో వీరిద్దరి కాంబినేషన్‌లో సినిమా రాకపోయినా వెంకటేశ్ కెరీర్‌లో సూపర్‌హిట్‌గా నిలిచిన 'నువ్వు నాకు నచ్చావ్' చిత్రానికి త్రివిక్రమ్ రచయితగా పనిచేశారు. ఆ సినిమా విజయంలో ఆయన సంభాషణలు కీలక పాత్ర పోషించాయి. ఇప్పుడు నేరుగా ఆయన దర్శకత్వంలోనే సినిమా వస్తుండటంతో అభిమానుల్లో అంచనాలు రెట్టింపయ్యాయి.గత ఏడాది ఆగస్టులో ఈ చిత్రానికి సంబంధించిన పూజా కార్యక్రమాలు జరగ్గా, ఈ బుధవారం నుంచి అధికారికంగా షూటింగ్ ప్రారంభం కానుంది. చిత్రాన్ని ఈ ఏడాది అక్టోబర్ 2న గాంధీ జయంతి సందర్భంగా విడుదల చేయనున్నట్లు నిర్మాతలు ఇప్పటికే ప్రకటించారు. నారా రోహిత్ చేరికతో సినిమా తారాగణం మరింత బలంగా మారింది.

# మంచి పాత్రల కోసమే వేచి చూస్తున్నా..

## పెళ్లికి కూడా తొందరలేదు: నిధి అగర్వాల్



సినిమా అవకాశాల కోసం తాను ఎప్పుడూ తొందరపడనని... జీవితంలో సినిమాలైనా, పెళ్లయినా దేనికీ హడావుడి పడేది లేదని నటి నిధి అగర్వాల్ స్పష్టం చేసింది. మంచి కథలు, అర్థవంతమైన పాత్రల కోసమే తాను వేచి చూస్తున్నానని తెలిపింది. 'ఈశ్వరన్', 'భూమి', 'కళగ తలైవన్' చిత్రాల తర్వాత తమిళంలో మళ్లీ నటించకపోవడానికి సరైన ప్రాజెక్ట్ రాకపోవడమే కారణమని చెప్పింది. నటనకు ప్రాధాన్యం ఉండే పాత్రలు చేయడానికి తమిళ చిత్రసీమ సరైన వేదిక అని వ్యాఖ్యానించింది.పవన్ కల్యాణ్‌తో 'హరి హర వీరమల్లు', ప్రభాస్‌తో 'ది రాజా సాబ్' వంటి భారీ చిత్రాల్లో నటించడాన్ని గొప్ప అదృష్టంగా భావిస్తున్నట్లు నిధి తెలిపింది. ప్రస్తుతం తెలుగు, హిందీ ప్రాజెక్టులతో బిజీగా ఉండటం వల్లే తమిళ సినిమాలకు కాస్త దూరమయ్యానని పేర్కొంది. వృత్తిపరంగా తాను ఎంతో కష్టపడతానని, అయితే మిగతా విషయాల్లో చాలా సోమరినని సరదాగా వ్యాఖ్యానించింది. అలాగే తనది చాలా సున్నితమైన మనస్తత్వమని, అందుకే భావోద్వేగాలను బయటకు చూపించనని తెలిపింది.

ప్రస్తుతం మరో రెండు కొత్త ప్రాజెక్టులకు సంబంధించిన చర్చలు జరుగుతున్నాయని, త్వరలోనే వాటి వివరాలు వెల్లడిస్తానని నిధి చెప్పింది. ఇకపోతే ఆమె త్వరలోనే 'మిరాయ్' పార్ట్-2 తో పాటు హిందీ సైకలాజికల్ థ్రిల్లర్ 'ది ఇన్‌ఫ్లుయెన్సర్' చిత్రాల ద్వారా ప్రేక్షకుల ముందుకు రానుంది.

# రెండో రోజే 50 శాతం పడిపోయిన జన నాయగన్ కలెక్షన్లు




తమిళనాడు సీఎం విజయ్ నటించిన చివరి సినిమా 'జన నాయగన్' బాక్సాఫీస్ వద్ద తొలి రోజు భారీ ఓపెనింగ్ సాధించినప్పటికీ.. రెండో రోజే వసూళ్లు గణనీయంగా తగ్గాయి. సాక్‌నిల్క్ అంచనాల ప్రకారం.. తొలి రోజు ఈ చిత్రం రూ.42.70 కోట్ల నెట్ వసూలు చేసింది. రెండో రోజు రూ.21.15 కోట్ల నెట్ మాత్రమే రాబట్టింది. అంటే కలెక్షన్లు 50.5 శాతం తగ్గినట్లు అంచనా. దీంతో రెండు రోజుల్లో దేశీయ నెట్ కలెక్షన్లు రూ.63.85 కోట్లకు చేరాయి.

ప్రపంచవ్యాప్తంగా సినిమా రెండు రోజుల్లో రూ.112.5 కోట్ల గ్రాస్ వసూలు చేసినట్లు ట్రేడ్ అంచనాలు చెబుతున్నాయి. ఇందులో భారత్ నుంచి రూ.75 కోట్ల గ్రాస్, విదేశాల నుంచి రూ.37.5 కోట్ల గ్రాస్ వచ్చినట్లు సమాచారం. రెండో రోజు ఓవర్సీస్‌లో రూ.10 కోట్ల గ్రాస్ వసూళ్లు నమోదయ్యాయి.

ఈ చిత్రానికి తమిళ వెర్షనే ప్రధాన బలం. రెండో రోజు తమిళంలో రూ.17.95 కోట్ల నెట్ రాగా, హిందీలో రూ.1.85 కోట్లు, తెలుగులో రూ.1.35 కోట్లు వచ్చాయి. తమిళనాడులోనే అత్యధికంగా రూ.15 కోట్ల గ్రాస్ వసూలు కాగా, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్-తెలంగాణ, కేరళ నుంచి కూడా మంచి వసూళ్లు నమోదయ్యాయి.అయితే ప్రేక్షకులు, విమర్శకుల నుంచి సినిమాకు మిశ్రమ స్పందన వస్తోంది. అయినప్పటికీ విజయ్‌కున్న స్టార్‌డమ్‌తో తొలి వారాంతంలో వసూళ్లు మరింత పెరిగే అవకాశముందని ట్రేడ్ వర్గాలు భావిస్తున్నాయి. అయితే రెండో రోజే కలెక్షన్లు సగానికి పైగా పడిపోవడం మాత్రం చర్చనీయాంశంగా మారింది.

# క్రేజ్ అయితే సెకెండ్ ఇన్నింగ్స్ నెక్ట్స్ లెవల్!



నటసింహ బాలకృష్ణ చిత్రాలలో ప్రతి పాత్రకు ఎంతో ప్రాధాన్యత ఉంటుంది. ముఖ్యంగా ఆయన సినిమాల్లో విలన్ పాత్రలు ..బలమైన నెగెటివ్ షేడ్స్ ఉన్న క్యారెక్టర్స్ ఎప్పుడూ ప్రత్యేకంగా నిలుస్తాయి. తాజాగా తెలుగు నటి ఐశ్వర్య రాజేష్ బాలయ్య సినిమాలో ఓ నెగెటివ్ రోల్‌లో కనిపించనుందని వార్తలొస్తున్నాయి. ఇప్పటి వరకు తనదైన నటనతో వైవిధ్యమైన పాత్రలు పోషించి మెప్పించిన ఐశ్వర్యా రాజేష్ ఇప్పుడు ఏకంగా నెగెటివ్ షేడ్స్ పాత్ర ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది. దర్శకుడు కొరటాల శివ రాసిన నెగిటివ్ రోల్ కు ఐశ్వర్యకు పర్ఫెక్ట్ గా సూటవుతుందని అంటున్నారు. మరి ఇందులో నిజాలు తేలాల్సి ఉంది. సాధారణ నటిగా కెరీర్ ప్రారంభించి సహజ సిద్ధమైన నటనతో నటిగా ఎదిగిన ఐశ్వర్య రాజేష్‌కు ఈ అవకాశం నిజమే అయితే పెద్ద సవాల్ అనే చెప్పాలి. సాధారణంగా హీరోయిన్లు కెరీర్ సెకండ్ హాఫ్‌లో ఇలాంటి ప్రయోగాలు చేయడానికి భయపడుతుంటారు. కానీ కథాబలం ఉంటే ఏ పాత్రనైనా చేయడానికి తాను సిద్ధమని ఐశ్వర్య నిరూపిం చుకుంటున్నారు. బాలయ్య లాంటి మాస్ హీరో సినిమాలో నెగెటివ్ రోల్ చేయడం అంటే సాధారణ విషయం కాదు. అది కూడా సినిమాలో కీలకమైన మలుపు తిప్పే పాత్ర అయితే నటనకు పూర్తి స్థాయిలో ఆస్కారం ఉంటుంది? ఐశ్వర్య రాజేష్ కెరీర్ నెక్ట్స్ లెవల్‌కు వెళ్లడం ఖాయం. ఇప్పటి వరకూ ఐశ్వర్యా రాజేష్ పోషించిన గృహిణి ... ఇంటెన్సివ్ లీడ్ రోల్స్ కంటే ఈ పాత్ర ఆమెలోని విభిన్న నటనను బయటకు తీసుకువస్తుంది. టాలీవుడ్‌లో పవర్‌ఫుల్ విలన్ పాత్రలు చేయడానికి నటీమణులు దొరకని ఈ రోజుల్లో ఐశ్వర్య లాంటి టాలెంటెడ్ ఆర్టిస్ట్ ఇలాంటి బాధ్యతను తీసుకోవడం నిజంగా సాహసోపేతమైన నిర్ణయమే.ఈ పాత్ర ద్వారా ఐశ్వర్య టాలీవుడ్ లో మాత్రమే కాకుండా ఇతర భాషల్లోనూ విలక్షణమైన పాత్రలకు కేరాఫ్ అడ్రస్‌గా మారే అవకాశం ఉంది. తెలుగు తెరపై పవర్ ఫుల్ విలనిజం పండించడానికి ఎంతోమంది సీనియర్ నటీమణులు ప్రయత్నించినా? సరికొత్త తరహా అప్రోచ్‌తో ఐశ్వర్య దీనికి పర్ఫెక్ట్‌గా సెట్ అవుతుందని చెప్పొచ్చు. ఒక స్టార్ హీరో సినిమాలో నెగెటివ్ షేడ్స్‌తో కనిపించడం ఆమె కెరీర్‌కు టర్నింగ్ పాయింట్ అవుతుందనడంలో సందేహం లేదు. అభిమానులు కూడా ఐశ్వర్య రాజేష్‌ను ఒక సరికొత్త కోణంలో చూడటానికి ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. నటిగా తన పరిధులను విస్తరించుకోవడానికి ఆమె తీసుకున్న ఈ నిర్ణయం టాలీవుడ్‌లో ఇతర నటీమణులకు కూడా స్పూర్తిగా నిలుస్తుంది. -సంక్రాంతికి వస్తున్నాం- సినిమాతో ఐశ్వర్య రాజేష్ లో అసలైన బయట పడింది. ఆమెలో ట్యాలెంట్ ని పక్కాగా వినియోగించుకున్న దర్శకుల్లో అనీల్ రావిపూడి హైలైట్ అయ్యాడు. అప్పటి వరకూ ఐశ్వర్య పోషించని పాత్రలు ఒక ఎత్తైతే? సంక్రాంతి సినిమాలో అమ్మడు పోషించిన పాత్ర మరో ఎత్తులా నిలిచింది. ఆ పాత్రతో ప్రత్యేకమైన గుర్తింపు ఇండస్ట్రీలో దక్కిన సంగతి తెలిసిందే.

# నాన్న ఆపరేషన్ సక్సెస్ : బ్రహ్మణి



సినిమా షూటింగ్ సమయంలో యాక్షన్ సన్నివేశం చిత్రీకరిస్తుండగా గాయపడిన ప్రముఖ నటుడు, ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణకు హైదరాబాద్‌లోని ప్రైవేట్ ఆసుపత్రిలో మోకాలి శస్త్రచికిత్స విజయవంతంగా పూర్తయింది. గాయం తీవ్రత దృష్ట్యా ప్రత్యేక వైద్యుల బృందం ఆపరేషన్ నిర్వహించగా, ప్రస్తుతం ఆయన ఆరోగ్య పరిస్థితి పూర్తిగా నిలకడగా ఉంది. శస్త్రచికిత్స అనంతరం ఆయనను నెల రోజుల పాటు పూర్తి విశ్రాంతి తీసుకోవాలని వైద్యులు సూచించారు.ఈ క్రమంలో బాలకృష్ణ కుమార్తె, మంత్రి నారా లోకేశ్ అర్ధాంగి నారా బ్రహ్మణి సోషల్ మీడియా ద్వారా ఆయన ఆరోగ్యానికి సంబంధించి అధికారిక సమాచారాన్ని పంచుకున్నారు. నాన్నకు ఆపరేషన్ సక్సెస్ ఫుల్‌గా ముగిసిందని, ఆయన వేగంగా కోలుకుంటూ పాత ఉత్సాహాన్ని తిరిగి పొందుతున్నారని ఆమె వెల్లడించారు. త్వరలోనే ఆయన మళ్లీ ప్రజాక్షేత్రంలోకి, పనుల్లోకి వస్తారని పేర్కొంటూ, ఈ క్లిష్ట సమయంలో తమ కుటుంబం కోసం ప్రార్థించి మద్దతుగా నిలిచిన అభిమానులకు, శ్రేయోభిలాషులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.ప్రస్తుతం ఆసుపత్రిలోనే వైద్యుల పర్యవేక్షణలో ఉన్న బాలయ్య మరో మూడు నాలుగు రోజుల్లో డిశ్చార్జ్ అయ్యే అవకాశముంది. అనంతరం ఇంట్లోనే విశ్రాంతి తీసుకుని పూర్తిగా కోలుకున్న తర్వాత తిరిగి సెట్స్‌లోకి అడుగుపెట్టనున్నారు. కాగా, ఈ హఠాత్ పరిణామంతో ఆయన నటిస్తున్న »NBK 111' సినిమా చిత్రీకరణకు తాత్కాలికంగా విరామం పడింది. బాలయ్య కోలుకున్న వెంటనే తదుపరి షెడ్యూల్‌ను ప్రారంభించేందుకు చిత్రబృందం సన్నాహకాలు చేస్తోంది.